పంచబాణకల్ప

సువర్ణ మిశ్రమము, నిస్సత్తువ, నరముల బలహీనత, దడ, బ్లడ్ ప్రెషర్, చాతగక్తము, ఆయాసము, మధుమేహము మొదలగు అన్ని జాడ్యములను వారించును. రక్తపుష్టిని, గుండెకు బలమును యిచ్చును. మూత్ర దోషములను వారించును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయముగా తయారు కాబడినది.

20 రోజుల మందు 40 బాట్లములు రు. 15-0-0 వి. పి. 1-0-0

ఆయుర్వేద ఇంజక్షన్లు, ఔషధములు దొరుకును. కేటలాగు ఉచితము.

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ-2. ఫోన్ నెం :818

Reg No H5634

4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు : కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad,

ప్రెసిడెంట్
వెజిటబుల్ హెరాయిల్, స్నో టాల్కంపౌడర్
బాలామంచివి
RATHOR TRADING CO., MADRAS

సంపుటి 3 హైదరాబాద్, శనివారం 17-5-1958 సంచిక 300

కాంగ్రెస్ పార్టీ యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేయడానికి కృషి

కూర్మయ్య, లక్ష్మయ్య గారలపై క్రమశిక్షణ చర్య రద్దు

సమాధానం పంపుకొనటానికి లచ్చన్న గారికి గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, మే 16

ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికలలో పార్టీ ఆదేశాలను ఉల్లంఘించినందుకు "విధానాన్ని" ప్రకటించి, భవిష్యత్తులో పార్టీ క్రమశిక్షణకు లోబడి ప్రవర్తిస్తామని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చినందున కాంగ్రెస్ క్రమశిక్షణచర్య కమిటీ ఆంధ్ర కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీయుతులు వేముల కూర్మయ్య, లక్ష్మయ్యగారలపైన చర్య తీసుకొనటం మానివేసిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ శ్రీమన్నారాయణ నేడిక్కడ వెల్లడించారు.

శ్రీ కూర్మయ్య, లక్ష్మయ్యగారలతో పాటే పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచికూడా సస్పెండ్ చేయబడిన శ్రీ గొట్ట లచ్చన్నగారికి ఆయనకు ఇవ్వబడిన నోటీసుకు సమాధానం పంపుకొనడానికి గడువు పొడిగించబడినదని ఆయన సమాధానం చూచిన తర్వాత తగిన నిర్ణయం తీసుకో బడుతుందని శ్రీమన్నారాయణ అన్నారు.

ఇటీవల రాజ్యసభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటుచేసే నందుకుగాను మూడు రాష్ట్రాలలో ఏడుగురు కాంగ్రెస్ వాదులపైన క్రమశిక్షణ చర్యలు గైకొనబడినవని శ్రీమన్నారాయణ అన్నారు.

వీరిలో హిమాచల్ ప్రదేశ్ వారు ముగ్గురు, బీహార్ వారుముగ్గురు, మధ్యప్రదేశ్ వారొక్కరు ఉన్నారు.

హిమాచల్ ప్రదేశ్ సభ్యుల బాధ్యు సంవత్సరాల పాటు పార్టీలో నుంచి తొలగించబడినవారు బీహార్ సభ్యులలో ఒకరిని ఐదు సంవత్సరాల పాటు, మిగతా ఇద్దరిని నాలుగుసంవత్సరాలపాటు పార్టీలోనుంచి తొలగించారు. మధ్యప్రదేశ్ సభ్యుడుని ఆరు సంవత్సరాల పాటు పార్టీలో నుంచి తొలగించారు.

వీరిపై చర్యతీసుకున్న క్రమశిక్షణ చర్య కమిటీలో శ్రీయుతులు పి. రాజేశ్వరి, జగ్ జీవన్‌రాం, లాల్ బహదుర్ శాస్త్రి, బల్వంతరాయ్ మెహతా, శ్రీమన్నారాయణ సభ్యులు.

ఒరిస్సా వ్యవహారం

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వైఖరి

న్యూఢిల్లీ, మే 16

ఒరిస్సాలో ప్రతిపక్షాలవారు మంత్రివర్గం నిర్మించాలని పట్టుతో కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామాను ఉపసంహరించుకోవాలని అధిష్ఠానవర్గం కొత్త ఆదేశ మేదీ ఇవ్వలేదని ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీమన్నారాయణ నేడిక్కడ విలేఖరులకు చెప్పారు.

రాష్ట్రపతి భాక్రానంగల్ పర్యటన వాయిదా

సిమ్లా, మే 16

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ తమ భాక్రానంగల్ జ్వాలాముఖి పర్యటనను వాయిదా వేసుకున్నారు.

The name for Good DRY-CLEANING DYEING & DARNING
FASHIONS ELECTRIC DRY-CLEANERS SECUNDERABAD & HYDERABAD

పాఠ్యగ్రంథాల జాతీయకరణ

తొలి ప్రచురణకు ముఖ్య మంత్రి ఆవిష్కరణ

హైదరాబాద్, మే 16

రాష్ట్రంలో పాఠ్యపుస్తకాల జాతీయకరణ కార్యక్రమం మూడు సంవత్సరాలలో పూర్తి చేయబడుతుందని ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ ప్రభుత్వాధ్వర్యంలో ప్రచురింపబడిన తొలి పాఠ్య పుస్తకాన్ని ఆవిష్కరిస్తూ ప్రకటించారు.

రాష్ట్రంలోని లక్షలాది బాల బాలికల శ్రేయస్సు దృష్ట్యా పాఠ్యగ్రంథాల జాతీయకరణ జరిగినదని, పదిపన్నెండు మంది వ్యక్తులకు నష్టం కలిగించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదనీ, పాఠ్యగ్రంథాల ప్రచురణమాత్రమే జాతీయం చేయబడినది గనుక ప్రచురణకర్తలు భారత, భాగవతాలవంటి ఇతర గ్రంథాలను ముద్రించుకొని లాభాలు పొందవచ్చునని, పాఠ్యగ్రంథాల ముద్రణ వారు వదలుకొనవలసివచ్చినందుకు విచారించనక్కరలేదని ముఖ్య మంత్రి అన్నారు.

పబ్లిక్ గార్డెన్స్‌లోని జుబిలీ హాల్‌లో ఆవిష్కరణోత్సవం జరిగింది. సమావేశానికి విద్యాశాఖ మంత్రి శ్రీ పట్టాభి రామారావు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రికి, తదితర ప్రముఖులకు విద్యాశాఖ కార్యదర్శి శ్రీ జె. పి. ఎల్. గ్విన్ స్వాగత మిచ్చారు.

పదైనా జాతీయం చేయటం జరిగేటప్పుడు కొందరు అభ్యంతరం చెప్పటం కలదని, పిల్లల శ్రేయస్సు ముఖ్యమనీ ప్రభుత్వం భావిస్తున్నది గనుక కొందరు నష్టపడినా లెక్కచేయరాదని ఆయన అన్నారు.

ఉన్నత రచనా జాతీయం చేసేటప్పుడు కూడా కొందరు అభ్యంతరాలు లేవదీశారనీ, అయితే ప్రజల అభివృద్ధి వారి శ్రేయస్సు ముఖ్యంగా ప్రభుత్వం పరిగణించి ఉన్నత రచనా జాతీయం చేయబడినదని ఆయన అన్నారు.

పాఠ్యగ్రంథాల ప్రచురణ జాతీయం చేయడంవల్ల పెక్కుమంది ప్రెస్ పని వారు నిరుద్యోగులు కాగలరన్న వాదంలో కూడా నిజం లేదనీ, ఇది వరలో ప్రైవేట్ వ్యక్తులు చేసేపనిని ఇప్పుడు ప్రభుత్వం చేయటం మాత్రమే జరుగుతున్నదనీ, పాఠ్యగ్రంథాల ప్రచురణ జాతీయం చేయటంవల్ల ఇకముందు పనివారలు ప్రభుత్వం క్రింద పని చేయవచ్చునని అయన అన్నారు.

జాతీయంచేయటంలోని ఆంతర్యం

చక్కగా ముద్రించబడిన గ్రంథాలను చౌకగా సరాలంలో అందచేయటమే జాతీయం చేయటంలోని ఉద్దేశ్యమని అయన అన్నారు.

పాఠ్య గ్రంథాలను ప్రచురించటానికి విద్యాశాఖలో ప్రత్యేకంగా ఒక భాగం ఏర్పాటు చేయబడగలదనీ, స్వంత అచ్చుయంత్రం, పరికరాలలో విద్యా శాఖలోని భాగం పాఠ్యగ్రంథాలను ప్రచురించగలదనీ, ఇందుకుగాను ప్రస్తుతానికి 5 లక్షల రూపాయలు మాత్రం కేటాయించబడినవనీ, ఈలోగా కర్నూలు లోని ప్రభుత్వ ముద్రణాలయంలో పాఠ్యగ్రంథాలు ముద్రించబడగలవనీ అయిన అన్నారు జాతీయకరణ పథకం క్రింద ప్రథమంగా ముద్రించబడిన 5 వ తరగతి పాఠ్యగ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు.

పాఠ్యగ్రంథాల సంఘం ఉపాధ్యా

(మిగతా 4వ పేజీలో)

తెలంగాణా ప్రాంతీయ సంఘం

ఉపాధ్యక్షురాలుగా మానుమా బేగం ఎన్నిక

హైదరాబాద్, మే 16

తెలంగాణా ప్రాంతీయ సంఘం ఈ రోజున సమావేశమైన సంఘ ఉపాధ్యక్షులుగారు శ్రీమతి మానుమా బేగమ్‌ను ఎన్నుకొన్నది.

ఈ సంఘం తెలంగాణా ప్రాంత ప్రజల న్యాయమైన హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రపతి లేక గత ఫిబ్రవరి ఒకటవ తేదీనాడు ఏర్పాటు చేయబడినది.

ఈ సంఘం కార్యక్రమ నిర్వహణకు మున్ముందు ఏర్పడబోయే ఉపసంఘాలు ఎలాచేసే పద్ధతిని సూచించడానికి అవసరమైన నియమ నిబంధనలను తయారు చేయడానికిగాను 8 మంది సభ్యులతో ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేయబడింది.

ఈ అడ్‌హాక్ కమిటీకి సంఘ అధ్యక్షులు శ్రీ కె. అచ్యుత రెడ్డిగారు అధ్యక్షులు దీనిలో మంత్రులు శ్రీయుతులు కె. వి. రంగారెడ్డి, వి. బి. రాజు, పి. వి. నరసింగ రావుగారలు, వి. వి. రాజేశ్వరరావు (కాంగ్రెస్) శ్రీ రావి నారాయణరెడ్డి (కమ్యూనిస్టు-పి. డి. ఎఫ్). శ్రీ వి. నరసింగరావు (సోషలిస్టు). శ్రీ కృష్ణమాచార్యులు (స్వతంత్ర) సభ్యులుగా ఉన్నారు.

ప్రాంతీయ సంఘం తిరిగి రేపు సమావేశమై తెలంగాణా ప్రాంతంలో విద్యాసౌకర్యాలు, ప్రజాశిక్షా కార్యక్రమాలకు సంబంధించిన తీర్మానాలపై చర్చ జరుపుతుంది.

మైసూర్‌లో నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం

మే 20 నాటికి మంత్రివర్గం సిద్ధపరచగలరట

మైసూర్, మే 16

మైసూరు ముఖ్యమంత్రిగా శ్రీ బి.డి. జట్టీ నేడు ప్రమాణ స్వీకారంచేశారు.

శ్రీ జట్టీచేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించడానికిగాను ఉదకమండలం నుంచి గవర్నర్ గా శ్రీ జయచామరాజ వడయార్ నేడే ఇక్కడికి వచ్చారు.

మధ్యాహ్నం 12-35 నుంచి ఒంటి గంట మధ్య జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో మైసూర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. వి. ఆర్. రావుకూడా పాల్గొన్నారు.

తర్వాత విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ జట్టీ మంత్రివర్గ నిర్మాణం విషయంలో అధిష్ఠాన వర్గం ఆదేశాలేమీ ఇవ్వలేదని, మంత్రులను ఎన్నుకొనటంలో తమకు స్వేచ్ఛ ఇవ్వబడినదని అన్నారు.

అయినప్పటికీ మంత్రివర్గ జాబితాను ప్రకటించేముందు దానిని అధిష్ఠానవర్గానికి సమర్పించి వారి ఆమోదాన్ని తీసుకొంటానని అన్నారు.

తన మంత్రివర్గంలో ఎంతమందిని చేర్చుకోవాలనే విషయం ఇంకా నిర్ణయించలేదని ఆయనఅన్నారు. కొత్త మంత్రులు మే 20 వ తేదీన ప్రమాణస్వీకారం చేయడానికి వీలుగా మంత్రివర్గ జాబితాను త్వరలో సిద్ధపరచగల్గుతానని ఆశాభావాన్ని ప్రకటించారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో విభేదాలను తొలగించడానికే తనను నాయకుడుగా ఎన్నుకొనటం జరిగింది గనుక నూతన మంత్రివర్గం జాబితాను తయారుచేసేముందు పార్టీలోని నాయకులందరినీ సంప్రదించటం నా విధి అని ఆయన అన్నారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ జట్టీ రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటమే తమ పరిపాలనను నెలకొల్పటమనేది అన్నారు.

"రేపు మీగ, అధ్యక్షుడు లోని ప్రజల వ్యక్తిని నేను" అని చెప్పారు కూడా మైసూర్ ముఖ్యమంత్రి శనివారోజున ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినవెంటనే ప్రజలకు సందేశాన్నిస్తూ "నేను కాంగ్రెస్ కార్యకర్తను. లెజిస్లేచర్ పార్టీ నాయకుడిగాను, ముఖ్యమంత్రిగాను ఎన్నుకోబడినప్పటికీ నేను కార్యకర్తగానే పనిచేస్తూ ప్రజలకు చేయగల్గినంత సేవ చేస్తాను" అని అన్నారు

శ్రీ జట్టీ ఈరోజు సాయంకాలం బెంగుళూరు ప్రయాణమై వెళ్ళారు.

కార్యవర్గం సిద్ధపరచిన 14 సూత్రాల పథకం

న్యూఢిల్లీ, మే 16

కాంగ్రెస్ పార్టీ యంత్రాంగంలో విభేదాలను, కక్షలను, కమశిక్షణారాహిత్యాన్ని దూరంచేసి పార్టీ వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేయడానికి ఉద్దేశించబడిన పథకాన్ని వివరిస్తూ కాంగ్రెస్ కార్యవర్గం ఈ రోజున 14 సూత్రాలుకల ఒక ప్రకటనను విడుదల చేసినది.

కాంగ్రెస పర్కింగ్ కమిటీ రెండు రోజులు సమాలోచనలు జరిపినమీదట ఈ ప్రకటన వెలువడింది. ప్రకటన ప్రదేశ్ కాంగ్రెస అధ్యక్షులకు, ముఖ్యమంత్రులకు పంపబడుతుంది. ప్రకటనలో పేర్కొనబడిన సూత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రులు ప్రదేశ్ కాంగ్రెస అధ్యక్షులు ఆచరణలో పెట్టవలసి ఉంటుంది.

కులమతరహిత విధానాలు అనుసరిస్తామని ప్రకటనలో పేర్కొనబడినది. రాజకీయాలలో ముఖ్యంగా పార్లమెంట్, అసెంబ్లీలకు అభ్యర్థులను నిర్ణయించడంలో కులాభిమానాలకు ఎంత మాత్రం తావు ఉండరాదనీ, నైతిక విలువలకు అధిక ప్రాముఖ్యం ఇవ్వాలనీ ప్రకటనలో పేర్కొనబడినది.

షెడ్యూల్డు కులాలకు, జాతులకు తప్ప, ఆర్థికంగా వెనుకబడిన ఇతర కులాలవారికి ఆర్థిక సహాయం కాని స్కాలర్‌షిప్స్ గాని ఇచ్చేటప్పుడు అన్నదాన్ని పరిశీలించి చెందిన వారన్న అలాంటప్పుడు గాక ఆ వ్యక్తి ఆర్థిక స్థితి పట్టికను అంశాన్ని పరిశీలించాలని ప్రకటనలో పేర్కొనబడినది;

సాంఘిక రాజకీయ రంగాలలో కులాభిమానాలను ధైర్యంగాను క్రమబద్ధంగాను ఎదుర్కొనాలని ప్రకటనలో సూచించబడినది.

సెక్యులరిజంలో కాంగ్రెస్ తన విశ్వాసాన్ని మరొకసారివ్యక్తంచేసింది. సెక్యులరిజం అంటే మతంలోనమ్మకంలేకపోవటం కాదనీ, అన్నిమతాలవారి విశ్వాసాలకు రక్షణ కలిగించటం ఆధ్యాత్మిక నైతిక విలువలను పెంపొందించటమూనని ప్రకటనలో వివరించబడినది.

కాంగ్రెస్ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వాలకు మన్య అధ్యక్షులు పార్టీకాలకి అనుభవజ్ఞులైన కాంగ్రెస్ పెద్దలు, రాష్ట్ర, జిల్లా, మండల అధ్యక్షులు మార్గదర్శకులుగా కృషి చేయాలనీ, వ్యవసాయం ఉత్పత్తి పెరుగుదల సాధించడానికీ, పారిశ్రామ్యమాన్ని ప్రోత్సహించటానికి ప్రతి మండల కాంగ్రెస సంఘం కూడా నీవ విద్యాభివృద్ధాత్మక పథకాలు తయారుచేసుకోవాలని ప్రకటనలో సూచించబడింది.

అభ్యర్థుల నిర్ణయాన్ని గురించి ప్రకటనలో ఇలా ఉన్నది.

"నియోజకవర్గ సంఘాల అభిప్రాయాలకు ఈ విషయంలో ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి, అంటే అభ్యర్థుల నియామకంలో మండల కాంగ్రెస్ సంఘాల మాటకు విలువ ఉండాలి."

కొద్దిరోజులలో కైరాన్ భవితవ్యం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 16

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్‌పై కొందరు కాంగ్రెస్ శాసనసభ్యులుచేసిన ఆరోపణలపైన కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు తమతీర్పును "కొద్దిరోజులలో" ప్రకటించగలదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీమన్నారాయణ నేడు విలేఖరులకు చెప్పారు.

శ్రీ కైరాన్ అసమర్థుడని, పరిపాలనా బాధ్యతలను చక్కగా నిర్వర్తించడంలేదని చేయబడిన ఆరోపణలపైన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ ఇటీవలనే పరిశీలన జరిపివచ్చారు తర్వాత కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఈ విషయంపై చర్చ జరిపినది.

ఢిల్లీలో పాక్ విమాన ప్రమాదంపై విచారణ

భారత ప్రభుత్వంచే కమిటీ నియామకం

న్యూఢిల్లీ, మే 16

నిన్న పాలం విమానాశ్రయంలో పాకిస్తాన్ విమానం ప్రేలిపోవటానికి గల కారణాలపై విచారణ జరపడానికి వెంటనే ఒక కమిటీని నియమించాలని భారత ప్రభుత్వం నిర్ణయించినట్టు నేటి రాత్రి ఇక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

పౌర విమానయాన శాఖ డిప్యూటీ డైరక్టర్ జనరల్ శ్రీ ఆర్. ఎస్. కట్టూ నాయకత్వంలో ఏర్పడిన ఈ కమిటీలో ప్రమాదాల చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వై. ఆర్. మల్‌హోత్రా సభ్యులు. ఈ కమిటీతో కలిసి పనిచేయడానికి తమ ప్రతినిధిని ఒకరిని పంపవలసినదిగా పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరటంకూడా జరిగినది.

నాసర్ కైరో చేరిక

కైరో, మే 16

రష్యాలో అధికార పర్యటన ముగించుకొని కర్నల్ నాసర్ నేడు సోవియట్ జెట్ విమానంలో కైరోకు తిరిగి వచ్చారు.

అల్జీరియా పరిస్థితిపై నాసర్ వ్యాఖ్య

బుడాపెస్టు, మే 16

అల్జీరియాలో ప్రస్తుతం వారి "చర్యలు" విజయవంతమైతే యుద్ధం

(మిగతా 4వ పేజీలో)

ఎగువ సభకు నామినేషన్‌లు

తెలంగాణా నియోజక వర్గాలకు సంబంధించిన వివరాలు

హైదరాబాద్, మే 16

ఆంధ్రప్రదేశ్ పరిధిలు ఎగువ సభలో 47 స్థానాలకు—స్థానిక సంస్థల నియోజక వర్గాల నుంచి 31, పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాల నుంచి ఎనిమిదేసి—నామినేషన్‌లు దాఖలు చేయడం పూర్తయినది.

ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్‌లు దాఖలు చేయడానికి గడువు ముగిసింది. ఆంధ్రప్రదేశ్ ఎగువసభలో మొత్తం 70 స్థానాలకంటాయి తక్కిన 48 స్థానాలలోనుంచి 31 స్థానాలకు సభ్యులను రాష్ట్రశాసనసభ్యులు ఎన్నుకుంటారు. తక్కిన 18 స్థానాలకు సభ్యులను గవర్నర్ నామినేట్ చేస్తారు.

స్థానిక సంస్థల నియోజక వర్గాలకు సంబంధించిన 31 స్థానాలలోనుంచి 30 స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నియమించినది. ఉపాధ్యాయులు, పట్టభద్రుల నియోజవర్గాలకు మాత్రం కాంగ్రెస్ అభ్యర్థులను పోటీకి పెట్టలేదు

పి. డి. ఎఫ్: కమ్యూనిస్టు పక్షంవారు స్థానిక సంస్థల నియోజక వర్గాలలో 8 స్థానాలకు, పట్టభద్రుల నియోజక వర్గం నుంచి 4 స్థానాలకు అభ్యర్థులనుపోటీకి పెట్టారు. ఉపాధ్యాయుల నియోజక వర్గం నుంచి వీరు కూడా ఎవ్వరిని పోటీకి పెట్టలేదు.

సోషలిస్టు పార్టీవారు స్థానిక సంస్థల నియోజక వర్గాల నుంచి ఇద్దరు అభ్యర్థులను, పట్టభద్రుల నియోజక వర్గంనుంచి ఒక అభ్యర్థిని నిలబెట్టారు.

నామినేషన్ పత్రాల స్క్రూటినీ మే 19 వ తేదీనాడు జరుగుతుంది నామినేషన్‌లను ఉపసంహరించుకొనడానికి ఆఖరు తేది మే 22 పోటీజరిగిన పక్షంలో పోలింగ్ జూన్ 22వ తేదీనాడు జరుగుతుంది.

తెలంగాణా ప్రాంత నామినేషన్ల వివరాలు

తెలంగాణా ప్రాంతంలోని మూడు పట్టభద్రుల నియోజక వర్గాలనుంచి 29 మంది అభ్యర్థులు, రెండు ఉపాధ్యాయుల నియోజక వర్గాల నుంచి 8 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అలాగే తెలంగాణా ప్రాంతంలోని అన్ని స్థానిక సంస్థల అధికారుల నియోజకవర్గాలకు 18 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు పరచారు

ఇతర నియోజక వర్గాల నామినేషన్‌ల వివరాలు ఇంకనూ తెలియ

(మిగతా 4వ పేజీలో)

యుద్ధ విరమణ సంధి చర్చల వైఫల్యం

కరీంగంజ్, మే 16

మహిషాసన్ సరిహద్దుపైన కాల్పులు జరపకుండా మరొక ఒడంబడిక చేసుకొనడానికిగాను అస్సాంలోని కచార్ జిల్లా అధికారి, తూర్పు పాకిస్తాన్ సిల్హెట్ జిల్లాధికారి జరిపిన సంభాషణలు ఈ రోజున విఫలమైనవి.

సరిహద్దు కాల్పులవల్ల దెబ్బతిన్న ప్రాంతాలపై సంయుక్తంగా విచారణ జరపడానికి మాత్రం ఉభయ అధికారులు అంగీకరించారు.

కాల్పుల విరమణపై ఒడంబడిక కుదరకపోవడానికి కారణం సరిహద్దు రేఖ విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనట. యుద్ధ విరమణ ఒడంబడిక సరిహద్దు రేఖ ఉనికి నిర్ణయం జరిగితేకాని సాధ్యం కాజాలదని అధికారులు అభిప్రాయ పడినారు.

గత రెండు నెలలలో ఇలాటి సమావేశం జరగటం ఇది ఐదవసారి. ఈ నాటి సమావేశంలో కచార్, సిల్హెట్ డిప్యూటీ కమిషనర్‌లు, పోలీస్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

గత ఆదివారంనాడు మదన్‌పూర్ తేయాకు తోటల కార్మికులపైన పాకిస్తాన్ పోలీసులు జరిపిన కాల్పులపైన వీలైనంత త్వరలో సంయుక్త విచారణ జరిపించాలని వీరు నిర్ణయించారు.

భారత, పాకిస్తాన్ దేశాలమధ్య స్నేహసంబంధాలు చెడిపోకుండా ఉండటానికియుద్ధవిరమణఒడంబడికజరగటం అవసరం అని వారు అభిప్రాయ పడినారు.

GANESH MEDICAL HALL
SULTAN BAZAR, HYDBAD
FRESH & GENUINE MEDICINES
ACCURATE DISPENSING
DISTRICT ORDERS
SUPPLIERS TO Govt. Departments

నిరాశ ఎందుకు ?



అది సహజమే, తెల్ల జిరోజములు మీ రూపును కళంకపర్చును కాని మీరు నిరాశజెంద నక్కర్లేదు. లక్షలాది జనుల వలె, లోమ వాడి వడుచుదనంగాను సొగసుగాను వుండండి.

లోమ

వెంట్రుకలను సహజంగా నలుపుచేయు జగత్ప్రసిద్ధమైనది.

సోల్ ఏజెంట్లు :
ఎమ్. ఎమ్. ఖంబట్‌వాలా అహమదాబాద్ 1.
ఏజెంట్లు : పి. నరోత్తమ్ అండ్ కం.,
బొంబాయి 2. Tel : 30575

ఏజంట్లు: పటేల్ & కో., కింగ్స్‌వే, సికింద్రాబాద్
ఎగుమతులకు సంబంధించిన అన్ని వివరాలకు:
ఎమ్. ఎమ్. ఖంబట్‌వాలా, అహమ్మదాబాద్ 1 తో సంప్రదించండి.

"ఎల్లోరా" బ్రాండ్ సిగరెట్ల ఉత్పత్తిదారులు
ది హింద్ టొబాకో అండ్ సిగరెట్ కం. లి.,
వారు శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకుతో తయారు చేయబడిన తమ
"స్టేట్స్‌మన్"
సిగరెట్‌ను మార్కెట్‌లో ప్రవేశ పెట్టారు. నేడే చవిచూడండి!
ప్యాకెట్ ఖరీదు 30 నయాపైసలు లేక 5 అణాలు

విళంబినామ సంవత్సరం
శనివారం, మే 17, 1958
వైశాఖ బహుళ చతుర్దశి
చతుర్దశి రా॥ 10-5
ఆశ్వని ఉ॥ 6-57
పర్వదినం సా॥ 5-25 మే॥ 7-13 వ॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదకవర్గం 4808
మేనేజ్‌మెంట్ 4960

శనివారం, మే 17, 1958

కమ్యూనిస్టు ప్రపంచం

రష్యా విదేశాంగ విధానంలో నిజంగా మార్పు వచ్చింది అని నమ్మినవారికి ఇటీవల రష్యా యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోకు జారీచేసిన హుకుమ్ ఆశ్చర్యాన్ని కలిగించక మానదు.

సోషలిస్టు గమ్యాన్ని చేరుకొనటానికి అనేక మార్గాలు ఉన్నవని, సోషలిస్టు లక్ష్య సాధనకు ఏ మార్గాన్ని అనుసరించాలన్న విషయాన్ని ఏ దేశానికాదేశం స్వయంగా నిర్ణయించుకోవచ్చునని ఇదివరకు రష్యా నియంత శ్రీ కృశ్చేవ్ ప్రకటించాడు. ఈ ప్రకటన వెలువడిన తర్వాత మార్షల్ స్టాలిన్ నిరంకుశత్వాన్ని ధిక్కరించి, కమ్యూనిస్టు కూటమినుంచి బహిష్కరించబడిన యుగోస్లావియాతో రష్యా రాజీపడటం, తరిగి ఉభయ దేశాల మధ్య సత్సంబంధాలు ఏర్పడటం జరిగింది. అయితే, ఇప్పుడు హఠాత్తుగా కృశ్చేవ్ "నేను గీచిన గీటు దాటరాదని" టిటోకు ఒక హుకుమ్ జారీ చేసాడు. ఈ హెచ్చరికను పాటించకపోతే తీవ్ర చర్యలు గైకొనగలమన్న బెదిరింపు కూడా ఈ హెచ్చరికలో ధ్వనించినది. ఈ హెచ్చరిక ప్రమాదకరమైనట్టి దనటానికి రష్యా అధ్యక్షుడు శ్రీ విరోషిలోవ్ తన యుగోస్లావియా పర్యటనను రద్దుచేసుకొనటం ఒక ప్రత్యక్ష నిదర్శనం. యుగోస్లావియా పూర్తిగా దాసోహమనకపోతే బహుశా రష్యా ఆర్థిక సహాయాన్ని కూడా నిలిపివేయవచ్చును. మరొక విచిత్రం ఏమిటంటే పోలండ్, హంగరీలతో సహా తక్కిన దేశాల కమ్యూనిస్టు పార్టీలు కూడా రష్యాతో పాటే యుగోస్లావియాను దుయ్యబట్ట వారంభించినవి. అయితే, స్టాలిన్ అంతటి వానినిధిక్కరించి నిరహించుకొగలిగిన మార్షల్ టిటో కృశ్చేవ్ బెదిరింపులకు లొంగుతాడని ఆశించటం పెట్టి భ్రమ.

పంచశీలలో విశ్వాసాన్ని ప్రకటించి, ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోరాదని ఉద్ఘాటించిన కృశ్చేవ్ ఈ విధంగా ఉన్నట్టుండి ఒక్కసారి ప్లేటు ఫిరాయించి, స్టాలిన్ వైఖరిని ప్రదర్శించి, స్టాలిన్ పద్ధతులకు ఒడిగట్టడం నిజంగా ఆశ్చర్యకరమే. కమ్యూనిజానికి సాత్విక స్వరూపం ఇవ్వటానికి తాను కంకణం కట్టుకున్నట్టు కృశ్చేవ్ ఇన్నాళ్ళూ వ్యవహరించటం కేవలం ఒక ఎత్తు నడమాత్రమేనా అని ఇప్పుడు అనిపిస్తున్నది. రష్యా ఆంతరంగిక వ్యవహారాలలో కృశ్చేవ్ తనకుగల అడ్డంకులను తొలగించుకొనటం, శాస్త్రవిజ్ఞానం, యుద్ధతంత్రం విషయంలో రష్యా బలాధిక్యతను సంపాదించటం జరిగింది కాబట్టి, పూర్వం వలనే కమ్యూనిస్టు సామ్రాజ్య విస్తరణకు కృశ్చేవ్ పూనుకొన్నాడా? కమ్యూనిస్టు పార్టీలన్నీ రష్యా నియంతను మత గురువుగా ఆరాధించాలని, రష్యా మాటను శిరసావహించాలని కృశ్చేవ్ అభిమతమైతే, ఇంతవరకు ఆతను వల్లించిన సూత్రాలు బూటకమన్నమాటేకదా? కృశ్చేవ్ ఈ విధంగా తన నిజస్వరూపాన్ని బైటపెట్టడం వల్ల రష్యా ఒక యుగోస్లావియాలోనే గాక, తక్కిన కమ్యూనిస్టేతర తటస్థ రాజ్యాలలో కూడా తన పలుకుబడిని పోగొట్టుకొనటం తథ్యం. సోషలిజానికి సంబంధించినంత వరకు "మేము చెప్పినదే వేదం" అన్న రష్యా ధోరణి సహించరాని విషయం. ఈ ధోరణి ఘర్షణలకు దారితీయక తప్పదు

— —

ఇండియాకు నేపాలు సర్వ సేనాని రాక

న్యూఢిల్లీ, మే 18

ఇండియా ప్రభుత్వం ఆహ్వానంపై నేపాలు సైనిక శాఖాధిపతి జనరల్ టోరన్ షంషీర్ జంగ్ బహదూర్ రాణా ఇండియాలో 11 రోజులపాటు పర్యటించే నిమిత్తం ఈ ఉదయం ఢిల్లీ చేరారు. నేపాలు సైనిక శాఖాధిపతితో ఆయన భార్య. నేపాలు సైనిక శాఖ శాఖాలకు 7 గురు ఆఫీసర్లు వచ్చారు.

పాలంలో దిగగానే, జనరలు టోరన్ దంపతులకు ఇండియా సైనిక శాఖ ప్రధాని జనరలు కె.ఎస్ తిమయ్య, శ్రీమతి తిమయ్య, ఢిల్లీలోని నేపాలు రాయబారి స్వాగతమిచ్చారు. సైనికులు వందన విన్యాసం చేశారు. వందన విన్యాసాన్ని తిలకించిన అనంతరం, నేపాలు సైనిక శాఖాధిపతి ప్రధాన సిబ్బంది అధికారులను, సైనిక శాఖ ప్రధాన కార్యాలయం అధిపతులను, ఢిల్లీ రాజస్థాన్ ప్రాంత సేనానిని, విదేశ దౌత్య కార్యాలయాలలోని మిలిటరీ ప్రతినిధులను కలుసుకున్నారు ఆ వెంటనే ఆయన సైనిక ప్రధాన కార్యాలయంలో సైనిక శాఖా ప్రధానిని సందర్శించారు. సాయంత్రం సైనిక శాఖ ప్రధాని జనరల్ కె. ఎస్. తిమ్మయ్య ఏర్పాటుచేసిన విందుకు హాజరైనారు.

రేపు ఉదయం జనరల్ టోరన్ రాజఘాట్ వద్ద మహాత్మాగాంధీ సమాధిపై పుష్పాంజలి సమర్పిస్తారు అపరాహ్నం రక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణమేనన్‌ను కలుసుకుంటారు.

నేపాలు సర్వసేనాని జలంధర్‌లో 3 రోజులపాటు ఉంటారు. డెహ్రాడూన్‌లో మరో 3 రోజులు గడుపుతారు శ్రీనగర్ ప్రాంతాన్ని, ఆగ్రాను సందర్శిస్తారు. మే 24వ భారతీయ వైమానిక దళం తాలూకు విమానం పై భాట్మండుకు తిరిగి వెళ్తారు.

— —

లోక్‌సభ నాల్గవ సమావేశం విశేషాలు

న్యూఢిల్లీ, మే 18

లోక్‌సభ నాల్గవ సమావేశంలో 22 ప్రభుత్వ బిల్లులు, 10 ప్రయివేటు సభ్యుల బిల్లులు ఆమోదించబడ్డాయి. ఈ సమావేశం శుక్రవారం నాడు ముగిసింది.

ఈ సమావేశం 30 రోజులలో 64 సార్లు జరిగినది. ప్రయివేటు సభ్యులు ప్రతిపాదించిన 10 తీర్మానాలను లోక్‌సభ పరిశీలించింది. ప్రశ్నోత్తరాల సమయంలో 5900 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వబడ్డాయి. ఇవేకాక రెండు స్వల్పవ్యవధి ప్రశ్నలకు మౌఖిక సమాధానాలు యివ్వబడ్డాయి.

లోక్‌సభ సమావేశం వాయిదా పడే సమయానికి ప్రభుత్వ బిల్లులు, 54 ప్రయివేటు సభ్యుల బిల్లులు మిగిలి వున్నాయి.

ఈ సమావేశానికి 61,000 మంది ప్రేక్షకులకు పాసులు జారీచేయబడ్డాయి ఫిబ్రవరి 19వ తారీఖు కమిటీ నివేదిక పై చర్చ జరిపినప్పుడు వచ్చిన ప్రశ్నల సంఖ్య 3181.

ఇండోనీషియా వ్యవహారాలలో అమెరికా జోక్యం

— చైనా హెచ్చరిక

పెకింగ్, మే 16

ఇండోనీషియా ఆంతరంగిక వ్యవహారాలలో అమెరికా వారి జోక్యాన్ని ఎదుర్కొనడానికిగాను ఆదేశానికి అవసరమైతే "మరి కొంత సహాయం" చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా ఈరోజున హెచ్చరిక చేసినది.

ఇండోనీషియా విప్లవ వాదులకు ఆయుధాలు, విమానాలు, పెట్రోలు సరఫరా చేయడానికి, ఇండోనీషియా ప్రాంతంపై బాంబుల దాడి జరపడానికి అమెరికా తాయినాన్ (ఫార్మోజా)ను స్థావరంగా ఉపయోగించుకుంటున్నదని చైనా ఆరోపించినది.

చైనా ఈ రోజున విడుదల చేసిన ప్రకటనలో ఇలా ఉన్నది:

"సామ్రాజ్యవాదుల జోక్యాన్నుంచి తమ దేశ స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమత్వాన్ని రక్షించుకొనడానికి ఇండోనీషియా ప్రభుత్వము, ప్రజలు సాగిస్తున్న పోరాటంలో చైనా ప్రభుత్వం వారికి సంపూర్ణ సహకారాన్ని అందజేస్తుంది.

"ఇండోనీషియాకు చైనా ఇదివరకు నూలుగుడ్డలు, లియ్యం మొదలుగునవి అప్పుగా సరఫరా చేస్తున్నది అవసరమైతే మరికొంత సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నది.

"అమెరికా ఇండోనీషియాలో జోక్యం కల్పించుకొనటం వెంటనే మానివేయక పోతే ఈ దురాక్రమణ చర్యలకు తగిన ప్రతిఫలం పొందవలసి ఉంటుంది."

— —

ఒరిస్సా కాంగ్రెస్ శాసన సభ పార్టీ నాయకత్వం

హరేకృష్ణ మెహతాబ్ రాజీనామా ఉద్దేశం విరమణ

భువనేశ్వర్, మే 15

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ సలహాపైన డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వ పదవీ విరమణ ఉద్దేశాన్ని విరమించుకున్నారు

శ్రీ మెహతాబ్ రాజీనామాపై చర్చ జరపడానికి గాను కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఈ రోజున ప్రత్యేక సమావేశం జరిపింది. ఈసమావేశంలో డాక్టర్ మెహతాబ్ తమ రాజీనామాను ఉపసంహరించాలని ఒత్తిడిచేయలేదు. డాక్టర్ మెహతాబ్ మే 7వ తేదీనాడు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. మే 9వ తేదీనాడు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి కూడా ఆయన రాజీనామా సమర్పించారు.

సమాజ వికాస కార్యక్రమాల నిర్వహణలో పంచాయితీల పాత్ర

మౌంట్ అబూలో నాలుగు రోజుల సమావేశం

న్యూఢిల్లీ, మే 14

సమాజ, వికాస కార్యక్రమాల నిర్వహణలో గ్రామపంచాయితీలు మరింత ప్రముఖంగా పనిచేసేందుకు తీసుకోదగు చర్యలను గురించి మౌంట్ అబూలో ఈ నెల 20వ తేదీనుంచి 24 వ తేదీ వరకూ జరిగే సమాజాభివృద్ధి శాఖ వార్షిక సమావేశం చర్చలు జరుపుతుంది.

భూమిశిస్తులో కొంత శాతాన్ని పంచాయితీలకు కేటాయించే విషయాన్ని గురించి, సమాజ,వికాస కార్యక్రమ పథకానికి శిక్షణ సౌకర్యాలను పెంపొందించే విషయాన్ని గురించి, కూడా ఈ సమావేశంలో చర్చలు సాగుతాయి.

— —

అధికార భాషా విచారణ సంఘం

న్యూఢిల్లీ, మే 18

పార్లమెంటు శాఖాలకు అధికార భాషా విచారణ సంఘం ఈవేళ యిక్కడ గోవిందవల్లభ్‌పంత్ అధ్యక్షతన సమావేశమై అధికార భాషా విచారణ కమిటీ సిఫార్సులను 3 గంటలసేపు చర్చించిందనీ సంఘం రేపు తిరిగి సమావేశమౌతుందనీ, నేడొక పత్రికా ప్రకటనలో పేర్కొనబడినది.

స్కూలు భవనాల నిర్మాణ వ్యయం తగ్గింపు

మౌంటు అబూలో రాష్ట్రీయ గోష్ఠి ప్రారంభం

న్యూఢిల్లీ, మే 18

భారత దేశంలో స్కూలు భవనాల నిర్మాణం అనే విషయంపై మౌంటు అబూలో ఏర్పాటు చేయబడిన రాష్ట్రీయ గోష్ఠిలో భారత ప్రభుత్వ విద్యాశాఖ ఉప సలహాదారు శ్రీ డి. ఎ. లాల్ మాట్లాడుతూ స్కూలు భవనాల నిర్మాణ వ్యయాన్ని తగ్గించి, ఆ విధంగా ఆదా అయిన ముత్తాన్ని విద్యా విస్తరణకు వినియోగించాలన్నారు.

స్కూలు భవనాల నిర్మాణ వ్యయం తగ్గించాలన్నది కొత్తగా బయలుదేరిన ఉద్దేశ్యం కాదనీ, ఏ రంగంలో చైనా దుబారాచేయడం పెద్ద వేరనీ, సమస్య జటిలమైనదనీ, ధనాభావం వున్నప్పుడు వ్యయాన్ని తప్పనిసరిగా తగ్గించాలనీ అన్నారు. ఈ దేశంలో స్కూలు భవనాల నిర్మాణ పథకాలు భవన నిర్మాణ శాస్త్ర నిపుణులు తయారు చేసే వారనీ, ఇతర దేశాలలో అధ్యాపకులు, విద్యా నిర్వాహకులకు కూడా ఈ ప్రణాళికలను రూపొందించడంలో సంబంధం వుంటుందని భవన నిర్మాణశాస్త్ర నిపుణుడు మిస్టర్ జి. ఎ. నాయ్ దీనిపై ప్లాను సిద్ధం చేస్తే ఇంజనీరు నిర్మాణం పూర్తి చేస్తారనీ విద్యా మంత్రిత్వ శాఖ స్కూలు భవనాల నిర్మాణం ప్రాజెక్టును ప్రారంభించగా దానినుంచి ఈ గోష్ఠులు అవతరించాయని కూడా ఈయన అన్నారు.

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచీ 10 సంవత్సరాలలోగా బాల బాలికలందరికీ 14 సంవత్సరాల వయస్సు వచ్చే వరకూ ఉచిత నిర్బంధ విద్యను కల్పించాలని రాజ్యాంగంలోని ఆదేశ సూత్రావళిలో పేర్కొనబడినదనీ, ఆగడువు 1960తో ముగియనున్నదనీ, అయితే ఈ లక్ష్యం నెరవేరే అవకాశంలేదనీ ఆయనఅన్నారు. 6-14 సంవత్సరాల వయస్సులోపల గలవారి సంఖ్య 7.8 కోట్లకు పైబడి వుంది. 1956 మార్చి 31 నాటికి 3 కోట్ల మంది స్కూళ్ళలో వున్నారు. స్కూలుకు వెళ్ళే వయస్సుగల ప్రతి 5 మంది పిల్లలలోను ఇద్దరిని మాత్రం స్కూలులో చేర్చుకోడానికి అవకాశాలున్నాయనీ ఆయన అన్నారు.

స్కూలు భవనాల నిర్మాణ వ్యయాన్ని తగ్గించడానికి కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ యిటీవల ఒక నిపుణుల బృందాన్ని నెలకొల్పినదనీ, ఆజట్టు నివేదికలు జరుపుతున్నదనీ విద్యా సలహాదారు శ్రీ కె. జి. సయ్యిద్దీన్ పంపిన సందేశంలో పేర్కొన్నారు.

పోలండు ప్రభుత్వ స్కాలర్ షిప్పులు

దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, మే 16

కుటీర, చిన్నతరహా పరిశ్రమలలో శాస్త్రీయ నమూనాలను వాడుక చేసే విషయంలో శిక్షణ పొందగోరే ఇద్దరు భారత పౌరులకు పోలండు ప్రభుత్వం స్కాలరు షిప్పులిస్తామని ప్రకటించింది ఈ స్కాలరు షిప్పులకు దరఖాస్తులు పంపుకునేందుకు గడువు 1958 ఏప్రిల్ 30వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకూ పొడిగించబడిందని కేంద్ర శాస్త్ర పరిశోధనల మంత్రిత్వశాఖ నేడొక ప్రకటన చేసింది. ఇదివరకే దరఖాస్తులు పంపినవారు తిరిగి పంపుకోనక్కరలేదు.

ఈ స్కాలరు షిప్పులకు సంబంధించిన పూర్తి వివరాలను, దరఖాస్తు ఫారాలను హిందీ చిరునామాకు వాని తెప్పించుకోవచ్చును.

"కేంద్ర శాస్త్ర పరిశోధనల సాంస్కృతిక వ్యవహారాల మంత్రత్వ శాఖ,
సి.ఎస్.ఆర్ విభాగం, భారతప్రభుత్వం,
న్యూఢిల్లీ."

సైనిక నర్సింగు శాఖలో కమీషను హోదాలు

న్యూఢిల్లీ, మే 14

సైనిక నర్సింగు శాఖ (జనరల్ నర్సింగ్ సర్వీస్)లో సిస్టర్ (లెఫ్టినెంట్) హోదాలో కమీషను ఉద్యోగాలు ఇవ్వబడతాయని రక్షణ మంత్రిత్వశాఖ వెడొక అధికార ప్రకటన చేసింది

21-35 ఏళ్ళ మధ్య వయస్కులైన మహిళా నర్సులు ఇందుకు దరఖాస్తు చేసుకోవచ్చును.

నిర్ణీత ఫారాలపై అభ్యర్థినులు తమ దరఖాస్తులను 1958 జూలై 15వ తేదీలోగా ఆంధేటట్టు క్రింది చిరునామాకు పంపుకోవాలి

"చీఫ్ ప్రిన్సిపల్ మేట్రన్, ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టరు జనరల్, ఆర్మ్డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్సు, న్యూఢిల్లీ"

— —

శ్రీ జాన్ డేవిస్ భారత దేశానికి రాక

న్యూఢిల్లీ, మే 18

అమెరికా విదేశాంగ శాఖలో పబ్లిక్ లా 480 కార్యక్రమం సలహాదారుడు శ్రీ జాన్ డేవిస్ నేటి మధ్యాహ్నం భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయిని కలుసుకున్నారు అమెరికా వ్యవసాయ శాఖకు చెందిన యిద్దరు ఉద్యోగులు, న్యూఢిల్లీలోని అమెరికా రాయబారి కార్యాలయ ఉద్యోగులు యిద్దరుకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం 45 నిమిషాల సేపు జరిగింది.

— —

న్యూఢిల్లీ, మే 18

ఇండియా నుంచి విదేశాలకు వచ్చే ఖర్చును పెద్ద ఎత్తున ఎగుమతి చేయగలందులకై ప్రభుత్వము ఉత్పత్తిదారులు త్వరగా కృషి జరపాలని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ శాఖాలకు మార్కెటింగు తనిఖీ విభాగం వారు ఒక నివేదికలో సిఫార్సు చేశారు.

దేశంలో మామిడికాయలతో ఏటా సగటున 700 టన్నుల పచ్చడి తయారు చేయబడుతోంది, ఇందులో నూటికి 82 వంతులు బ్రిటన్. అమెరికా, మలయా, కెనడా దేశాలకు ఎగుమతి చేయబడుతోంది.

కొత్త రకం రాకెట్ విమానం

న్యూయార్క్, మే 9

కొత్తగా తయారు చేస్తున్న రాకెట్ విమానం ఎక్స్-15. ఒక ఏడాదిలో పరీక్షకు పట్టబడుతుందని, వైమానిక శాఖ సహాయమంత్రి మాల్కాం మాలిన్ ప్రకటించారు.

"ఒక ఏడాది లోపున అమెరికన్ వైమానికుడొకడు ఎక్స్-15- విమానాన్ని గంటకు సుమారు 3600 మైళ్ళ వేగంతో (సెకండుకు ఒక మైలు) నడుపుకొంటూ నూరుమైళ్ళకు మించిన ఎత్తుకు వెడతాడు" అన్నారాయన.

సౌకాదళం, జాతీయ వాతావరణ సలహా సంఘంవారి సహకారంతో వైమానిక శాఖవారు ఈ విమానాన్ని నిర్మిస్తున్నారు.

వైమానిక దళంలో ఒక ఉన్నతాధికారి అయిన లెఫ్టినెంట్ జనరల్ డోనాల్డ్ బి పుట్ ఈ మధ్యనిలా అన్నారు:

"ఈ పరిశోధక విమానం నిజానికి అంతరిక్ష వాహనంగాని, విమానంగాని దానితో మొదట్లో అంతరిక్షంలో పరిశోధనలు చేయడం వలన లభించే సమాచారాన్ని ఆధారంగా తీసుకొని, మానవ చోదిత ఉపగ్రహాన్ని నిర్మించడానికి చర్యలు తీసుకొంటారు.

"ఎక్స్-15 విమానానికీ, మానవ చోదిత ఉపగ్రహానికీ పెద్దతేడా ఉండదు. ప్రొపెల్లెంట్ మాత్రమే రెండింటికీ తేడా ఉంటుంది. ఎక్స్-15 పరిశోధనల ఫలితంగా, భూమి చుట్టూ మానవ చోదిత ఉపగ్రహం తిరగడం తగినంత త్వరలో జరుగగలదు."

ఎక్స్-15 రాకెట్ విమానాన్ని బి-52 బాంబర్ విమానం మీద ఆకాశంలో కంటా తీసుకు వెళ్లి వదులుతారు. ఈ ప్రయోగాలను కాలిఫోర్నియాలోని వైమానిక దళం వారి ఎడ్వర్డ్స్ విమానాశ్రయంలో జరుపుతారు.

— —

ఆసియా ఆటలపోటీలు

టోకియో, మే 18

ఈ నెల 24న ప్రారంభమయే ఆసియా ఆటల పోటీలకు హాజరు కావటానికి టోకియోకు ఇరాన్ పాసోదరుడైన ప్రిన్స్‌ఘోలాం రెజా బయలుదేరారు. ఆయన ఇరానియన్ ఒలింపిక్ కమిటీ ప్రెసిడెంటు.

హిందీలో సాంకేతిక వైజ్ఞానిక పదజాలం

సాంకేతిక వైజ్ఞానిక పదాలకు హిందీ పర్యాయ పదాలను రూపొందించడంలో ఆయా నిపుణుల సంఘాల సరసమైన ధోరణిని అవలంబిస్తున్నాయి.

విద్యా మంత్రిత్వ శాఖ తాలూకు హిందీ విభాగం వారు నియమించిన ఈ సంఘాలు ముఖ్యమైన ఆయాప్రాంతీయ భాషలనుండి ఎన్నో పదాలను హిందీలోకి ప్రవేశపెట్టాయి. ఉదాహరణకు "లతీస్టేటివ్", "ఎగ్జిక్యూటివ్" జుడీషియల్ అనే పదాలకు కన్నడంలో వాడబడుతున్న విధానాంగ, కార్యాంగ, న్యాయాంగ అను పర్యాయ పదాలు యథాతథంగా హిందీలో ప్రవేశపెట్టబడ్డాయి అలాగే మరాఠీలో 'మమారాండంకు బదులుగా వాడే 'యాది' అను పదాన్ని, తెలుగులో 'ఇంకట్లకు బదులుగా వాడే 'బంధనా' అనే పదాన్ని హిందీలోకి అరువు తెచ్చుకోవడం అయింది. వివిధ ప్రాంతీయ భాషల వాఙ్మయ సంపదను ఈ విధంగా సద్వినియోగ పరుచుకొని హిందీలో సమగ్రమైన పదజాలాన్ని సృష్టించడానికి కృషి జరుగుతోంది.

నిర్వహసామాన్యంగా వాడుకలో ఉన్న ఇంగ్లీషు పదాలు ఉన్న వున్నట్టు హిందీలో ప్రవేశపెట్టబడ్డాయి. ఇందుకు ఉదాహరణగా మనీఆర్డరు, లీడ్ స్పీకరు బ్యూరో, సెన్సార్, వారంటు, కోరం, కోటా వంటి మాటలను పేర్కొనవచ్చును.

అంతర్జాతీయంగా వాడుకలో ఉన్న ఇతర పదాలను హిందీ ఉచ్చారణకు అనువుగా మార్చి హిందీలోకి తీసుకోవడం జరుగుతోంది. కొలతలు, నూనె కలూ, ప్రముఖ వైజ్ఞానికుల పేర్లు ప్రాతిపదికగా గల పదాలూ, ఈ విధంగా మార్చబడుతున్నాయి. ఉదాహరణకు వోల్ట్ మీటరు హిందీలో వోల్ట్ మాపీ అయింది. కాని గ్రామ్, లిటరు, ఎర్గ్ అనే పదాలు మాత్రం ఉన్నదివున్నట్లుగానే హిందీలో ప్రవేశపెట్టబడ్డాయి ఇకపోతే అంతర్జాతీయంగా వాడుకలో లేని ఇంగ్లీషు పదాల విషయం. ఇటువంటి వాటికి హిందీలోగాని, యితర ప్రాంతీయభాషలలోగాని వ్యవహారంలో పర్యాయ పదాలు లేని పక్షంలో కొత్త వాటిని సృష్టించడం జరుగుతోంది. ఈ పదాలను రూపొందించడంలో అవి సులభోధకంగా ఉండేటట్లు, నిర్దిష్టార్థ ప్రతిపాదకంగా ఉండేటట్లు జాగ్రత్త వహించడం జరుగుతోంది.

హిందీలో సాంకేతిక, వైజ్ఞానిక పదజాలాన్ని రూపొందించడానికి ఉన్నతాధికారాలు కల్పిన బోర్డు ఒకటి ఏర్పాటు చేయబడింది. ఇందులో ముఖ్య వైజ్ఞానికులు, భాషా వేత్తలు సభ్యులుగా ఉన్నారు. విద్యా మంత్రిత్వ శాఖ వారు 1950 లో దీనిని నెలకొల్పారు. ఈ బోర్డు పేరు వైజ్ఞానిక పదజాల నిర్ణాయక మండల. ఈ మండలి 1952 జనవరిలో ఒక హిందీ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ విభాగం ఆయా శాస్త్రాలలో పదజాలాన్ని సృష్టించడానికి వేర్వేరుగా నిపుణుల సంఘాలను నియమిస్తుంది.

హిందీ పర్యాయ పదాలను గూర్చి మొదట్లో హిందీ విభాగం వారు ఆ తర్వాత నిపుణుల సంఘాలు, చివరికి వైజ్ఞానిక పదజాల నిర్ణాయక మండలి వారు చర్చలు జరుపుతారు. పిమ్మట ఆ పదాలను అభిప్రాయ సేకరణార్థం సమర్థులైన వ్యక్తులకు, సంస్థలకు అందచేయడం అవుతుంది. ఆ తర్వాత వారు పంపే సూచనల దృష్ట్యా వాటిని సవరించి ఖరారు చేయడం జరుగుతుంది.

ఇంత వరకు హైస్కూలు ఇంటర్మీడియేటు తరగతులు వాడబడే వైజ్ఞానిక పదాలు ఖరారు చేయబడ్డాయి గ్రాడ్యుయేషు, పట్టభద్రానంతర తరగతులకు సంబంధించిన పదాలు ఇప్పుడు రూపొందించ బడుతున్నాయి.

పరిపాలనా విషయకమైన పదజాలాన్ని రూపొందించడంలో చాలా కృషి జరిగింది. 1956వ సంవత్సరాంతం వాటికి వివిధ ప్రభుత్వ శాఖలకు కావలసిన పదజాలం చాలవరకు తయారు అయింది. నౌకాయానం, విమానయానం, వాతావరణ శాస్త్రం, టెలికమ్యూనికేషన్లకుసంబంధించిన పదాలు సమస్తం తయారు చేయబడుతున్నాయి. హిందీ విభాగం వారు యింతవరకు మొత్తం 1,10,000కు పైగా పదాలు రూపొందించారు. వీటిలో 32,000 పదాలు అంతిమంగా ఆమోదించబడ్డాయి. మరో 18 000 పదాలు త్వరలో ఖరారు చేయబడనున్నాయి.

ఇంకా మరో 2,50 000 పదాలకు పర్యాయ పదాలను రూపొందించవలసి ఉన్నదంటే, ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యభారం ఎంత గురుతరమైనదో స్పష్టం కాగలదు.

ఉర్దూ భాషావర్గాలకు అధిక సౌకర్యాలు

కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానాలు

న్యూఢిల్లీ, మే 16

ఉర్దూభాష వ్యవహారంలో ఉన్న ప్రాంతాలలో ఆ భాషలో బోధించడానికి, దానిని ప్రాంతీయ భాషగా ఉపయోగించడానికి తగు సౌకర్యాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఈ రోజున కోరినది.

జాతీయభాషపై చేసిన మరొక తీర్మానంలో కార్యవర్గం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నియమాలు జరుపునప్పుడు మైనారిటి వర్గాలవారికి కూడా సంపూర్ణ ఉద్యోగావకాశాలు లభించేటట్టు చూడాలని భాషా విషయకంగా కాని, మరే ఇతర కారణంతో కాని ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని కోరినది.

రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న కార్యవర్గం సమావేశాలు ఈ రోజున ముగిసినవి కార్యవర్గం ఈ రోజున అనేక తీర్మానాలు చేసినది. మరొక తీర్మానంలో దేశ వాస్తవ్యులందరూ జాతి ఐక్యతకు కృషి చేయాలని కోరబడినది.

ఈ రెండు తీర్మానాలు కూడా గత వారాంతంలో ఇక్కడ జరిగిన ఏ.ఐ.సి.సి. సభలో ప్రధాని నెహ్రూ వెలిబుచ్చిన అభిప్రాయాల నుంచి ఉద్భవించినవే.

భాషా సమస్యపైన, జాతీయ ఐక్యతపైన కాంగ్రెస్ విధానాన్ని ఈ తీర్మానాలలో పునరుద్ఘాటించటం జరిగినప్పటికీ ఈ రెండు తీర్మానాలలోను దేశంలో కుల, మతవిద్వేషాలు, విభేదాలు బాగా పెరిగిపోతున్నందుకు ప్రధాని నెహ్రూ వెలిబుచ్చిన ఆందోళన ప్రతిధ్వనిస్తూనే ఉన్నది.

ఉర్దూ భాషపై కార్యవర్గం చేసిన సలహాలలో నాలుగవ తరగతి వరకు మాతృభాష కలవారందరికీ అభిప్రాయ విద్యాబోధనా సౌకర్యాలు, పరీక్షలు ప్రశ్నా సౌకర్యాలు కల్పించటం, ఉపాధ్యాయులకు ఉర్దూలో శిక్షణా సౌకర్యాలు కల్పించటం, ఉర్దూలో ముద్రిత పాఠ్యపుస్తకాలను ప్రచురించడం అన్ని కార్యాలయాలలోను, కోర్టులలోను ఉర్దూ దరఖాస్తులను, పత్రాలను స్వీకరించటం మొదలగునవి ఉన్నాయి

ఆరోగ్య సూత్రాలను గురించి ప్రజలలో ప్రచారం

రాష్ట్ర మంత్రులకు శ్రీ కర్మార్కర్ లేఖ

న్యూఢిల్లీ, మే 18

ఆరోగ్య సమస్యలను నిర్మాణాత్మక దృక్పథంతో పరిశీలించడం ముఖ్యమనీ అంటే, వ్యాధులను నివారించేందుకు తీసుకోదగు చర్యలను గురించి ప్రజలలో ప్రచారం చేయవలసి ఉందనీ, కేంద్ర ఆరోగ్యమంత్రి, శ్రీ డి. పి. కర్మార్కర్, రాష్ట్రాల ఆరోగ్య మంత్రులకు వ్రాసిన ఒక లేఖలో సూచించారు.

ఇందుకై అప్పుడప్పుడు ఆరోగ్య సేవా శిబిరాలను ఏర్పాటుచేసి, ఆరోగ్య సమస్యలను గురించి ప్రజలకు తెలియజేస్తాలనీ, ఇందుకయ్యే ఖర్చును చాలా వరకూ రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలనీ ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

ఈ సందర్భంలో ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రాలు ప్రముఖమైన కృషి నిర్వహించవలసి ఉందనీ, ప్రజలలో ఆరోగ్య సూత్రాలను ప్రచారం చేయడానికి ఆ కేంద్రాలు ఉత్తమ సాధనాలుగా తయారు కావాలనీ శ్రీ కర్మార్కర్ అన్నారు.

— —

వరదల నివారణ పథకాలకు ధన సహాయం

పనామా పెట్టుబడితగ్గుదల దృష్ట్యా తిరిగి కేటాయింపు

న్యూఢిల్లీ, మే 14

ద్వితీయ ప్రణాళిక పెట్టుబడి 4600 కోట్ల రూపాయలనుంచి 4500 కోట్ల రూపాయలకు తగ్గించినందున వరదల నివారణకు వివిధ రాష్ట్రాలకు కేటాయించిన ముత్తాలను తిరిగి కేటాయించే విషయమై కేంద్రవరదలనివారణసంస్థ సమావేశం నాడు న్యూఢిల్లీలో సమావేశమై చర్చించింది. ద్వితీయ ప్రణాళికలో వరదల నివారణ పథకాలకు కేటాయించబడిన ముత్తం 55 కోట్ల రూపాయలకు తగ్గించబడినదని, రాష్ట్రాలకు కేటాయింపులు తిరిగి సవరించబడతాయనీ, యీ సమావేశంలో ప్రకటించబడింది ఈ సమావేశానికి శ్రీ వాఫిజ్ మహమ్మద్ అధ్యక్షత వహించారు.

సంక్షిప్త వార్తలు

తుపాను మార్గాన్ని కనిపెట్టి తెలిపే బెలూన్ రేడియోలు

వాషింగ్టన్, మే 18

తుపానులు ఏ మార్గంలో పోతున్నాయో ఇప్పటికంటె ఇంకా బాగా కనిపెట్టటానికి అమెరికా వెదర్ బ్యూరో వారు రేడియో పరికరాలు అమర్చబడిన ఆరు బెలూన్లను తుపానులలోకి ఎంపడానికి సిద్ధపరచారు ఇవన్నీ నేనొకదాంతో ఇది. బెలూన్‌కు దానిని ఎప్పుడూ ఒకే ఎత్తున ఉంచే ఆటోమాటిక్ సాధనాన్ని అమర్చి తుప

రక్షణ దళాల వార్తలు

వైమానిక దళ రజతోత్సవం ప్రత్యేక తపాలబిళ్ళ!

న్యూఢిల్లీ, మే 15

భారతవైమానిక దళం రజతోత్సవం సందర్భంలో తంతి తపాల శాఖవారు ఏప్రిల్ 80 వ తేదీన 15 నయాపైసల దేశీయతపాలబిళ్ళను, 90 నయాపైసల విదేశాలకు పంపే తపాల బిళ్ళను జారీ చేసింది. 1958 వ సంవత్సరంలో తంతి తపాలశాఖ భారత వైమానిక దళం వారు తీసిన ఎవరెస్టు శిఖరం ఫోటోతో ఒక ప్రత్యేక తపాలబిళ్ళను జారీచేశారు ప్రపంచంలోకల్ల ఎత్తయిన ఎవరెస్టు శిఖరాన్ని జయించిన శీయుతులు టెన్సింగ్, హిల్లరీల ధైర్యసాహసాలకు పరిగణనగా ఆ తపాలబిళ్ళ జారీచేయబడింది.

o o o

సమితి సైనికుల తీర్థయాత్ర

మార్చినెల మధ్యనుంచి ఐక్యరాజ్యసమితి అత్యవసర సైనిక దళానికి చెందిన 25 మంది సిబ్బంది గల రెండు జట్లు సమితి విమానాలలో జోర్డాన్‌లోని పవిత్ర స్థలాలకు వెళ్ళివచ్చాయి సమితి సైనిక ప్రధాన కార్యాలయంలోని సంక్షేమ విభాగంవారు ఈ యాత్రలను ఏర్పాటు చేస్తున్నారు.

o o o

నౌకాదళ చరిత్రలో కొత్త అధ్యాయం

వైస్ అడ్మిరల్ రామదాస్ కటారి ఏప్రిల్ 22వ తేదిన భారత నౌకాదళం ఆధిపత్య స్వీకరణతో దేశ నౌకాదళ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఈ పదవికి ఆయనను నియమించడం దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఈ దళం సాధించిన అభ్యుదయానికి నిదర్శనం. మన మాతృభూమికి సేవచేయడానికి, నవభారత నిర్మాణానికి మేమందరమూ శక్తి వంచన లేకుండా కృషి చేయగలమని తిరిగి ప్రతి ఒక్కరూ ప్రమాణం చేయాలని వైస్ అడ్మిరల్ కటారి కోరారు.

o o o

ఆయుధాల ఉత్పత్తి

ఆయుధాల ఉత్పత్తి, అభివృద్ధి, శాస్త్రీయ పరిశోధనల విషయంలో ఉత్పత్తిదార్లు, వాడకం దార్ల మధ్య సన్నిహితత్వాన్ని పెంపొందించడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి, పార్లమెంటులో రక్షణ శాఖ పద్దులపై చర్చ జరిగిన వెనువెంటనే రక్షణ మంత్రి సాయుధ దళ సిబ్బందిని ఢిల్లీలో సమావేశపరిచి త్రివిధ బలాలకు అవసరమైన ఆయుధాల ఉత్పత్తిని పెంపొందించే విషయంలో తమ దృక్పథాన్ని పునర్నిర్ణయం చేయవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఆయుధాల విషయంలో స్వయంసమృద్ధిని సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, భారత సాయుధ దళాలకు దేశీయ ఆయుధాలను సమకూర్చాలనీ ఆయన అన్నారు.

రక్షణ శాఖ శాస్త్రవేత్తలు, సైనిక సిబ్బంది తమ శక్తిసంతటిని సమీకరించుకుని పారిశ్రామికీకరణకు కృషి చేయాలని రక్షణ మంత్రి చెప్పారు.

o o o

ఆసియా క్రీడల పోటీ

టోకియోలో జరుగనున్న ఆసియా క్రీడల పోటీల సందర్భంలో సైకిలు పోటీలో పాల్గొనడానికి ఎన్నిక చేయబడిన నలుగురిలోను ముగ్గురు భారత వైమానిక దళానికి చెందినవారు. భారత దేశంలో యిటీవల జరిగిన జాతీయసైకిలు ఛాంపియను మీద పోటీలో వైమానిక దళంవారి ప్రాబల్యం ప్రశంసనీయంగా వున్నది. వైమానిక దళం జట్టులో హర్బాదల్ చేతన్ సింగ్ వారి వున్నారు.

o o o

భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్న విదేశ భాషల బోధనా పాఠశాలలనుంచి 8,000 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. ఇంతవరకూ 44 మంది అభ్యర్థులు చైనీస్, ఫ్రెంచి, జర్మన్, జపనీస్, పర్షియన్, రష్యన్, టిబెటన్ భాషలలో దుభాషీల కోర్సు పూర్తి అయ్యారు.

o o o

రక్షణశాఖ మాజీఉద్యోగుల పునర్నియామక పథకం క్రింద యిప్పటివరకూ పౌర ఉద్యోగాలకు 800 మాజీ సైనిక ఉద్యోగులు సెలక్టయారు. తిరిగి ఉద్యోగులకోసం దరఖాస్తులు పెట్టిన వారి సంఖ్య నేటికి 1050. వీరిలో 278 మందిని పౌర ఉద్యోగాలకు ఎన్నిక చేశారు. మరో 269 మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్రింద, 19 మందికి ప్రయివేటు రంగంలోను ఉద్యోగాలు యివ్వబడ్డాయి.

o o o

ప్రాంతీయ సైన్యం యొక్క పేరు ప్రతిష్టలను పెంపొందించడానికి, అక్కడ యిక్కడా వున్నలోటుపాట్లను సవరించుకోడానికి, ప్రాంతీయ సైనిక సిబ్బందికి అనేక సౌకర్యాలు కల్పించబడ్డాయి. ఈ సైన్యానికి చెందిన జూనియరు కమిషన్డు ఆఫీసర్లకు, ఇతర సిబ్బందికి, విశాలాంగత్వం వచ్చినప్పుడు యిచ్చే మొత్తం, ప్రత్యేక పింఛను పెంచుతూ తీర్మానాలు చేయబడింది.

పట్టు వస్త్రాల ఎగుమతులు

న్యూఢిల్లీ, మే 16

ఎగుమతి చేయబడే పట్టువస్త్రాలలో వాడుక చేయబడిన పట్టు మొత్తాన్ని నిర్ణయించే పథకాన్ని కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖకు చెందిన ఎగుమతుల ప్రోత్సాహక విభాగం డైరెక్టరు కార్యాలయం ఆమోదించింది.

ఈ పథకం క్రింద ఆ పరీక్ష సాగించేందుకుగాను పట్టు, రేయాన్ వస్త్రాల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ బొంబాయి, కలకత్తా, మద్రాసు, బెనారస్, బెంగుళూరు వంటి నగరాలలోనిబృందాన్ని నియమిస్తోంది.

ఈ పరీక్షను బట్టి, ఉత్పత్తి దార్లకు దిగుమతి చేయబడిన ముడి పట్టును సరఫరా చేస్తారు. ఈ పథకం క్రింద ప్రయోజనాలు పొందగోరే వారు క్రిందిచిరునామాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలి.

"కార్యదర్శి, పట్టురేయాన్‌వస్త్రాల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ; రేషమ్ భవన్, 78, పీర్ నారిమన్ రోడ్డు బొంబాయి-1"

1958-68 సంవత్సరపు రూపాయి బుణం

న్యూఢిల్లీ, మే 10

నాలుగున్నర శాతం వడ్డీగల 1958-68 సంవత్సరపు రూపాయి బుణం బాపతు మిగిలిన 1959 జూన్ 1వ తేదీన చెల్లింపబడతాయి. ఆ తరువాత బాటాపై వడ్డీ చెల్లింపబడదు. అయితే 1959 జూన్ 1వ తేదీ ఆదివారం కావడం వల్ల అంతకు ముందు రోజునే అంటే 1958 మే 31 వ తేదీనే ఆ మొత్తం చెల్లింపబడుతుంది.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను "పబ్లిక్ డబ్బు" కార్యాలయాలకు గానీ, బ్రోకరేజీలకు గానీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలకు గానీ వాకబు తెలుసుకో వచ్చును.

గ్రామీణ విద్యా విధానాలు

ద్వితీయ అంతర్రాష్ట్రీయ గోష్ఠిలో చర్చలు

శ్రీనగర్, మే 18

వివిధ గ్రామీణ విద్యా సంస్థల ప్రతినిధులు, ప్రముఖ విద్యా వేత్తలు ద్వితీయ అంతర్రాష్ట్రీయ గోష్ఠి సందర్భంలో యిక్కడ నేడు సమావేశమై ఈ గోష్ఠి లోగడ నెలకొల్పిన ఉప సంఘాలు సమర్పించిన నివేదికలను పరిశీలించారు.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన యీ గోష్ఠికి కాశ్మీర్ విద్యామంత్రి శ్రీ బామిలాల్ వకీల్ సన్నాహారంభోత్సవం చేశారు. అంతర్విశ్వవిద్యాలయ విద్యాగోష్ఠి డైరెక్టరు శ్రీ కె ఎల్. జోర్డియా దీనికి అధ్యక్షత వహించారు. ఫోర్డు ధర్మసంస్థ, అమెరికా సాంకేతిక సహాయ సంస్థ ప్రతినిధులు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు. వెంటనే (అమెరికాలోని) వివిధ కళాశాలకు చెందిన శ్రీ దీన్ బూయా స్మిత్ తమ అమూల్య సలహాలను అందజేశారు.

గ్రామ ప్రజలకు అనువైన విద్యా విధానాలను చర్చించడమే ఈ గోష్ఠి యొక్క ప్రధాన లక్ష్యం. పరిశోధనలు, విద్యా విస్తరణ కార్యకలాపాలు గ్రామీణ విద్యా సంస్థలలో అవి ముఖ్యమైన పాత్రను వహిస్తున్నందున, ఆ సంస్థలకు చెందిన ప్రతినిధులు తమ అనుభవాల దృష్ట్యా సమస్యలను పరిశీలిస్తున్నారు

గ్రామీణ ఉన్నత విద్యను గురించి పనిచేస్తున్న వివిధ సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరిచి ఆ సంస్థల మధ్య సన్నిహితత్వాన్ని పెంపొందించదగు చర్యలకు ఈ గోష్ఠిలో చర్చలు జరుగుతున్నాయి. ఈ గోష్ఠి మే 16వ తేదీన ముగుస్తుందని ఆశించబడుతున్నది.

బిళ్ళలు, బాక్సైట్లు మొదలైన వాటికి కస్టమ్సు, ఎక్సైజు సుంకాలపై రిబేటు ముదరా

న్యూఢిల్లీ మే 18

ఎగుమతి నిమిత్తం తయారు చేయబడే బిళ్ళలు, బాక్సైట్లు, మొదలైన పింగాణి వస్తువుల తయారీలో ఉపయోగించబడే ముడిపదార్థాలపై చెల్లించిన కస్టమ్సు, కేంద్ర ఎక్సైజు పన్నుపై రిబేటు ముదరా యివ్వడానికి ప్రభుత్వం చిత్తు నిబంధనలను ప్రకటించినదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ రెవెన్యూ విభాగంవారు నేడొక పత్రికా ప్రకటన చేశారు. ఈ నిబంధనలపై అభ్యంతరాలుగాని, సూచనలుగాని తెలియచేయదల్చినవారు 1958 మే 24వ తేదీలోగా పై మంత్రిత్వశాఖకు తెలియజేయాలి.

కాగితం చుట్టబడినబిళ్ళలు, బాక్సైట్లు, కాగితం చుట్టబడిన వాటికి, మధ్యలో మెత్తగా వుండే బిళ్ళలకు, టాఫీలకు వరుసగా 100 పౌనులకు 11 రూపాయల 15 నయాపైసలు, 15 రూ. లు, 18 రూ. లు 30 నయాపైసలు, 18రూ. లు రిబేటు ముదరా యివ్వబడుతుందని ప్రకటింపబడింది.

విమాన ప్రమాదంలో 21 మంది మరణం

న్యూఢిల్లీ, మే 16

నిన్నరాత్రి ఇక్కడ జరిగిన విమాన ప్రమాదంలో 21 మంది మరణించినట్లు పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ అధికారుల వల్ల తెలుస్తున్నది.

(విమాన ప్రమాదాన్ని గురించి వార్తలు అందినంతవరకు ఆంధ్ర జనత నిన్నటే ప్రకటించింది. (సం.)

గాయపడిన 18 మందిలో ఒకరికి ప్రమాదకరంగా గాయాలు తగిలాయి. గాయపడిన వ్యక్తులు మిలిటరీ ఆస్పత్రిలో చేర్చబడ్డారు, గాయపడిన వారిలో ముగ్గురు స్త్రీలు కూడా ఉన్నారు.

గాయాలు తగిలిన 10 సంవత్సరాల బాలిక పరిస్థితికూడా ఆందోళన కలిగిస్తున్నది. ప్రమాదం జరిగిన వెంటనే 20 మంది మృతకళేబరాలను, 18 మంది గాయాలు తగిలినవారిని మిలిటరీ ఆస్పత్రికి చేర్చారు చికిత్సచేయడానికిగాను మిలిటరీ డాక్టర్లు పిలిపించబడ్డారు.

తొలి వార్తలు

38 మంది ప్రయాణికులతో పాలం విమానాశ్రయం నుండి బయలు దేరిన పాకిస్తాన్ ఎయిర్‌లైన్స్ విమానం విమానాశ్రయానికి సమీపంలో కూలిపోయింది. ఆస్పత్రికి చేరవేస్తుండగా తుత్ గ్రామములలో ముగ్గురు మరణించారు.

భారత కాలమానం ప్రకారం రాత్రి 8-20 గంటలకు, భూమిపై 50 అడుగుల ఎత్తునుండి విమానం కూలిపోయింది. కూలిన వెంటనే నిప్పు అంటుకొని విమానం తగులబడింది. విమానాశ్రయానికి 2 ఫర్లాంగుల దూరాన పొలాలలో ఈ ప్రమాదం జరిగింది ప్రమాదం జరిగే సమయానికి విమానం భూమినుండి 50 అడుగుల ఎత్తుపైన మాత్రమే పైకి లేచింది:

విమానం పూర్తిగా దగ్ధమైపోయింది ప్రమాదం జరిగిన తక్షణమే అగ్నిమాపక దళాలు ప్రమాద స్థలానికి హుటాహుటి వెళ్ళి అగ్నిని చల్లార్చటానికి అర్ధరాత్రి వరకు కృషి చేశాయి.

సగం కాలిపోయిన మృతకళేబరాలతోను, కాలిపోయిన శరీరాలతో జీవన్మరణాల మధ్య కొట్టుకులాడుతున్న క్షత గాత్రులతోను, కాలి బూడిదైపోయిన విమాన శకలాలతోను ప్రమాద ప్రాంత దృశ్యం భీభత్సంగా ఉన్నది.

ప్రమాదంలో చిక్కుకొన్న 38 మందిలో విమానంలో పనిచేసే వ్యక్తులు 6 మంది ఉన్నారు. ప్రయాణికులలో, భారతీయులు, పాకిస్తానీయులు, 6 మంది బ్రిటిష్ దేశస్తులు, 6 గురు అమెరికన్లు, ఇద్దరు రష్యన్లు, ఇద్దరు జర్మన్లు, ఒక డచ్ దేశీయుడు ఉన్నారు.

విమానంలో ఒక చివర మూర్ఛిల్లి ఉన్న ఒక పాకిస్తాన్ యువకుడు ఒకటి రెండు చిన్నగాయాలతో సురక్షితంగా బయట పడ్డారు. ప్రమాద పరిస్థితులలో బయట పడటానికి ఏర్పరచబడిన మార్గం తెరవబడి ఉండటం చూచి ప్రమాదం జరుగుతున్నదని తెలిసిన వెంటనే తాను బయటకు దూకినట్లు అతను విలేఖరులతో చెప్పాడు.

విమానంలో ప్రయాణం చేస్తున్న లండన్ టైమ్స్ ఢిల్లీ విలేఖరి కూడా స్వల్ప గాయాలతో ప్రమాదం నుండి బతికి బయటపడ్డాడు.

ఎయిర్ హోస్టెస్ తోసహా విమానంలో పనిచేసే సిబ్బంది సురక్షితంగా ఉన్నారు.

ఒక వృద్ధుడు వృద్ధురాలు, షరోన్ బాలిక విమానపు చివరి ద్వారం నుండి చెక్కుచెదర కుండా బయటకు దిగినట్లు తెలుస్తున్నది.

చిన్నరకం కాఫీ తోటల యజమానులకు ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, మే 14

కాఫీ తోటలను అభివృద్ధి చేయడానికి ఆర్థిక సహాయం కోరుతూ చిన్నరకం, కాఫీతోటల యజమానులు 120 మంది పెట్టుకొన్న దరఖాస్తులను భారతీయ కాఫీ బోర్డు యింతవరకు ఆమోదించింది.

కాఫీగింజల ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి పంచవర్ష ప్రణాళిక క్రింద 1956 అక్టోబరులో ఒక పథకం ప్రారంభించబడింది. ఈ పథకం క్రింద 1958 ఫిబ్రవరి మాసాంతం వరకు చిన్నరకం తోటల యజమానులకు మొత్తం సుమారు 6.4 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది 50 ఎకరాల లోపు విస్తీర్ణం గల కాఫీ తోటల యజమానులకు ఋణాలు రూపేణా ఈ సహాయం మంజూరు చేయబడుతోంది. పెద్దరకం తోటల యజమానులకు పంట విలువను బట్టి పెద్ద మొత్తాలు అడ్వాన్సుగా యివ్వబడుతున్నాయి. తోట యజమానులు 1957-58 లో ఋణాలకోసం పెట్టుకున్న అనేక దరఖాస్తులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయి.

మీకు తెలియునా?

భారతదేశంలో ఉప్పుపరిశ్రమ

1. భారత దేశంలో ఉప్పు ఉత్పత్తి 1957లో 9 కోట్ల 88లక్షల మణుగులు 1956 లోని ఉత్పత్తి 8 కోట్ల 89 లక్షల మణుగులు. 1957లో ఉత్పత్తి గత సంవత్సరం ఉత్పత్తి కంటే నూటికి 11 వంతులు ఎక్కువ. ఉప్పు ఉత్పత్తి విషయంలో భారత దేశం 1957 లో కొత్త రికార్డును స్థాపించింది.

2. భారత దేశంనుంచి 1957లో 1 కోటి 19 లక్షల 29 వేల మణుగుల ఉప్పు ఎగుమతి అయింది 1957 లోని ఎగుమతులు 1956 లోని ఎగుమతుల కంటె నూటికి 48 వంతులు ఎక్కువ. 1951-52లో భారత దేశం ఉప్పు విషయంలో స్వయం సమృద్ధిని సాధించినప్పటినుంచీ యింత మొత్తం మునెన్నడూ ఎగుమతి కాలేదు.

3. లైసెన్సులు గల ఉప్పు ఫ్యాక్టరీలలో తయారయ్యే ఉప్పుకు నాణ్యం విషయంలో ప్రమాణాలు నిర్ణయించబడ్డాయి. ఆ ఉప్పులో నూటికి 95 వంతులు సోడియంక్లోరైడు వుండాలని నిర్ణయించబడింది.

4. రైళ్ళద్వారా ఉప్పు సంపదికి మండలాల వర్గతి కొనసాగించబడుతున్నది. కొన్ని చోట్ల రవాణాయిబ్బందులు కారణంగా తప్ప యితరచోట్ల ఉప్పు కొరతలేదు.

5. ఉప్పు ఉత్పత్తి దార్ల సహకార సంస్థలను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి. గత సంవత్సరం బొంబాయి, మద్రాసు, కలకత్తా ప్రాంతాలలో రెండేసి చొప్పున ఆరు సహకార సంఘాలు నెలకొల్పబడ్డాయి

6. కేంద్ర ఉప్పు సలహా సంస్థ, ప్రాంతీయ సలహా సంస్థలు 1957 అక్టోబరులో తిరిగి నెలకొల్పబడ్డాయి.

7. ఉప్పు పరిశ్రమ అభివృద్ధిని పరిశీలించడానికి అధికార అనధికార ప్రతినిధులతో కూడిన ఒక కమిటీ నెలకొల్పబడింది.

8. పబ్లిక్, ప్రయివేటు రంగాలలో ఉప్పు ఉత్పత్తులను పెంపొందించడానికి ద్వితీయ ప్రణాళికలో 1.9 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి.

భారత ప్రమాణీకరణ సంస్థ

న్యూఢిల్లీ, మే 14

బొగ్గు, రాతి బొగ్గు ధర్మాలను పరీక్షించేందుకు భారత ప్రమాణీకరణ సంస్థ ఆరు ముసాయిదా ప్రమాణాలను రూపొందించి ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ప్రకటించింది.

వీటిని గురించి తమ అభిప్రాయాలు తెలియజేయ గోరేవారు 1958 జూన్ 30 వ తేదీలోగా క్రింది చిరునామాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలి.

"భారత ప్రమాణీకరణ సంస్థ, మనక్ భవన్, 9, మథుర రోడ్డు, న్యూఢిల్లీ-1."

వినోదవాణి

ఆదివారం, మే 18, 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్; కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 భక్తిమకరంద్ 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సంస్కృత కార్యక్రమము 8-45 లలిత గాత్ర సంగీతము 9-00 పిల్లల కార్యక్రమము (ఉర్దూ) 9-45 నేటి విశేష కార్యక్రమము (హిందీ) 10-15 విరామ సంగీతము 10-30 గీతావళి 10-30 టి.వి. విశ్వనాథన్ 11-00 శాస్త్రీయ సంగీత్ 11-15 ఎస్. సంహారి బృందం 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 12-50 మరాటీలో వార్తలు 1-00 మరాటీలో కార్యక్రమము 1-45 నాదస్వరం 1-50 తెలుగున వార్తలు 2-00 సుగమ్‌సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2 20 ఆటవిడుపు: పిల్లల కార్యక్రమము 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ; బాలనాగమ్మ; బుర్రకథ కథకులు: సాలపర్తి వీరయ్య బృందం ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ బాలనాగమ్మ (రెండవ భాగం) 7-30 కుమార్ పిస్పే ఎస్. నరహరి తబ్లా 8-30 ఆంగ్లమున ప్రసంగము: ఎల్. ఎస్. బాల సుబ్రహ్మణ్యం 8-45 సుగమ్ సంగీత 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9.30 రసమయి ఆధునిక కవితలు (రూపకము) 9-45 గీతావళి 10-00 టి. వి. విశ్వనాథన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి:

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని, వెంకటేశ్వర సుప్రభాతం 7-00 తెలుగున వార్తలు 7-15 నేదునూరి కృష్ణమూర్తి 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సుప్రభాతమ్ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వాద్యబృందము: 1-30 శాస్త్రీయ గాత్ర సంగీతము 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 సుగమ సంగీతము 2-20 ఆటవిడుపు: పిల్లల కార్యక్రమము 3 00 మిస్సియమ్మ: తమిళపాట (రేడియో సంక్షిప్త చిత్రం) 4-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగునవార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 డాక్యుమెంటరీ చిత్రాల సమీక్ష 7-40 సుగమ సంగీతము: ఎస్ వి రాధాకృష్ణయ్యలు 8-00 సి కె జోషి. 8-30 సంస్కృతుల పోలికలూ 9-00 ఆంగ్లమున వార్తలు 9-10 సుగమ్ సంగీత్ 9 30 రసమయి 9-45 ద్వారం వెంకటస్వామి నాయుడు: పద్యాలు 10-00 చల్లపల్లి సత్యదేవి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

నాసర్ రష్యా పర్యటన ముగింపు

కైరో ప్రయాణం

మాస్కో, మే 16

రష్యాలో 18 రోజులు అధికార పర్యటన జరిపిన అనంతరం ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కర్నల్ నాసర్ ఈరోజు ఉదయం విమానంలో కైరోకు బయల్దేరి వెళ్ళారు.

రష్యా అధ్యక్షుడు క్లిమెంటీ వరోషిలోవ్, ప్రధాని నికిటా క్రుశ్చేవ్, ఇతర ప్రముఖ నాయకులు విమానాశ్రయంలో కర్నల్ నాసర్‌కు వీడ్కోలు ఇచ్చారు.

ఈ సందర్భంలో అధ్యక్షుడు వరోషిలోవ్, అధ్యక్షుడు నాసర్ ఇద్దరు ప్రసంగాలు చేశారు.

దరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్

ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255

16-5-1958 శుక్రవారం

సన్నబియ్యము కొ॥	58-8-0	65-4-0
సన్నబియ్యం పా॥	70-0-0	8 -0-0
దొడ్డు బి॥	48-0-0	51-0-0
బి॥ అక్కుల్లు	53-8-0	55-0-0
19 వ నెంబరు	49-0-0	54-0-0
గోటైబియ్యము	45-0-0	46-0-0
కుసుమ బి॥ పా॥	58-0-0	59-0-0
" కొ॥	55-8-0	58-0-0
ఢిల్లీఖోగాలు	60-0-0	61-0-0
" కొ॥	—	57-0-0
కె.12 బియ్యము	58-0-0	60-0-0
"	—	56-0-0
జొన్నలు-తెల్లవి	88-0-0	86-0-0
" చట్టి	81-0-0	82-8-0
పసుపు	48-0-0	50-0-0
కందులు	46-0-0	50-0-0
ఎర్రకందులు చి॥	44-0-0	46-0-0
పెసలు	56-0-0	58-0-0
మినుములు	53-12-0	55-0-0
శనగలు	38-0-0	39-0-0
ఉలవలు	34-0-0	—
నెల్లెము	35-0-0	41-0-0
మిర్చి	140-0-0	180-0-0
చింతపండు	36-0-0	45-0-0
ఉల్లిగడ్డ	8-0-0	11-4-0
గోధుమలు	58-0-0	64-0-0
ఎర్రగోధుమలు	58-0-0	—
మక్క గోధుమలు	59-0-0	—
కుసుమలు	44-0-0	47-0-0
నువ్వులు	100-0-0	115-0-0
ఇలాతిపలుకు చి॥	53-0-0	61-0-0
ఇలాతిపలుకు పె॥	85-0-0	86-0-0
పత్తిగింజలు	29 8-0	30-0-0
నూనె 12 సిట్లు	16-0-0	16-10-0
కందిపప్పు పె॥	60-0-0	65-0-0
కందిపప్పు చి॥	55-0-0	60-0-0
మినప పప్పు	70-0-0	78-0-0
పెసర పప్పు	75-0-0	81-0-0
శనగ పప్పు	45-0-0	48-0-0
సిరశనగపప్పు	66-0-0	71-0-0
వరియాలు	52-8-0	56-4-0
అంచూరు	6-8-0	7-11-0
బొడ్డుమిర్చి	150-0-0	19 -0-0
మోతులు	8-0-0	8-4-0
సోంపు	—	63-0-0
యెల్లిపాయ	6-0-0	8-8 0
సన్న అనాసు	16-0-0	—

వెబ్బడ భూమయ్య, నారాయణ

వెండి బంగారం నగల వర్తకులు.

సిద్దిఅంబర్ బజారు హైదరాబాద్

ఫోన్ నెం॥ 6290

16-5-1958

తేజాపు బంగారం	112-50
కినాన్ మార్కు బిళ్లలు	113-0
వెండి తు॥ 100 కి	193-00
వెండి తు॥ 1 కి	2-00
నవరసు	71-00

(4వ పాఠం తరువాయి)

యీ బహుమతులకు దరఖాస్తులను 1958 జూన్ 30 వ తేదీలోగా పంపుకోవాలి

ఇందుకు సంబంధించిన ఇతర వివరాలను న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ కార్యదర్శికి వ్రాసి తెలుసుకోవచ్చును.

రఫీ అహమ్మద్ కిద్వాయ్ స్మారక బహుమతులు

పశుపోషణ, వ్యవసాయ రంగాలలో పరిశోధనలకు

న్యూఢిల్లీ, మే 16

పశుపోషణ, వ్యవసాయ రంగాలలోనూ, అందుకు సంబంధించిన ఇతర రంగాలలోనూ గణనీయమైన పరిశోధనలు సాగించిన వారికి సాలినా 11 బహుమతులివ్వాలని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ సంకల్పించింది.

ఒక్కొక్క బహుమతి విలువ ఐదు వేల రూపాయలు. వీటిని రఫీ అహమ్మద్ కిద్వాయ్ స్మారక బహుమతులని వ్యవహరిస్తారు.

ఈ క్రింది విషయాలలో సాగించే పరిశోధనలకు యీ బహుమతులివ్వబడతాయి.

1. వ్యవసాయ ఆర్థిక శాస్త్రం, వ్యవసాయఇంజనీరింగు వ్యవసాయరసాయన శాస్త్రం, వ్యవసాయ వృక్షశాస్త్రం, వ్యవసాయ జంతుశాస్త్రం, తోట పెంపకం, పశుపోషణ, పశువ్యాధులు, పాడిపరిశ్రమ, వ్యవసాయ గణాంక శాస్త్రం.

పై విషయాలలో గణనీయమైన పరిశోధనలు సాగించి, ఉత్తమ ఫలితాలను ప్రకటించిన వారికి యీ బహుమతులివ్వబడతాయి.

1957 వ సంవత్సరంలో జరిపిన పరిశోధనా ఫలితాలను తెలియజేస్తూ

(మిగతా 6వ కాలంలో)

విజయవంతమైన 10వ సంయుక్త వారం!

తెమిసి వారి

రాజ్ తిలక్

(హిందీ)

ప్రభాత్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-00; 6-15, 9-30

తీరందాజ్ గుల్బర్గా — రాజ్ మహల్ జాల్నా

Bahar

విజయవంతమైన 12 వ సంయుక్తవారం!

బి. ఏ. ఎస్. ప్రొడక్షన్స్‌వారి

'చెంచులక్ష్మి'

అంజలి, నాగేశ్వరరావు, ఎస్. వి.రంగారావు, రేలంగి, జాఖ్జీ

దీపక్ హైద్రాబాద్ (CIMA) — ప్యారడైజ్ సికింద్రాబాద్ — రాజరాజేశ్వరి వరంగల్

—నవయుగ రిలీజ్—

విజయవంతమైన 6వ సంయుక్తవారం

పొన్నలూరి బ్రదర్స్‌వారి

* శోభ *

ఎన్ టి. రామారావు, అంజలి, రాజసులోచన, ముక్కామల, రమణారెడ్డి రేలంగి

సాగర్ హైదరాబాద్ — చిత్రా సికింద్రాబాద్

ఆటల సమయాలు: 2-45 6, 9-30 — ఆటల సమయాలు: 2 45, 6-15, 9-30

మార్కండేయ వరంగల్

(Cima) —పూర్ణా రిలీజ్—

మధురమైన సంగీతం, మనోహర నృత్యాలు, భయంకర కత్తియుద్ధాలతో ఇంతకుముందు ఎవరునిర్మించని అత్యుత్తమమైన చిత్రం...

ఆర్.కె.ఆర్. ప్రొడక్షన్స్ వారి

పియా మిలన్



వైజయంతీమాల, హెలెన్, రాజసులోచన, శ్రీరాము,

దర్శకత్వం రఘునాథ్ — సంగీతం: గణేష్

స్టేట్ హైద్రాబాద్ (Tripla) — జీయా మల్లేపల్లి — రాహత్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మే 16

ఆరంభ ధర	36. 42
ముగింపు ధర	36 56

మీకు ఉత్తమ సలహాకై
ప్రజల అభిప్రాయము మంత్రులే
కాక వైద్య ప్రముఖుల
సలహా
(సంస్థ)

డాక్టర్ ఎం. కే. పండిత్

ప్రిన్సిపాల్ మెడికల్ కాలేజి
మొహతెమీం ఉస్మానియా అను
పతి (పెన్షెన్డ్) ఇట్లు వ్రాయు
చున్నారు. నేను గత కొలది దిన
ములో డాక్టర్ లు ఖ్యాన్
గారితో కలియుట తటస్థించినది
వారితో నా కంటిపరీక్ష చేయించు
కొని. ఎదుటన నా కంటిఅద్దముల
వలన బాధచెందుచుంటిని. నా కంటి
పరీక్ష చేసికందుకుగాను నాకు తృప్తి
కలిగి ఆనందము చేకూరినది. మం
చిగా పరీక్షించిరి. వీరు కంటిపరీక్ష
లో చాలానేర్పరి అగుటలో ఏలాటి
సందేహములేదు వారు రెఫ్రాక్షన్
స్పెష్టు (కంటిపరీక్ష చేయుచికటిగది)
లో చాల నేర్పరి. నేను నా మిత్రు
లద్వారా వారి సంగతివిని నావయ
స్సుకు అనువగు మంచి అద్దములు
ఇవ్వగలరని నమ్మితిని. నానమ్మకము
నిజమని రుజువైనది. వారుపరీక్షించి
యిచ్చిన అద్దములు. ఇపుడు వాడు
చున్నాను చాల నమ్మకమైనవి.
నా కండ్ల కొరకు వారు ఇచ్చిన
మందులు చాల లాభకరమైనవి
వీరి ప్రతిపని ప్రతిభావంతముగా
ఉండునని నా అనుభవమువల్ల
తెల్పుచున్నాను. వీరు తమ ప్రతి
భతో చాలకాలముప్రజా సేవచేయు
దురుగాక యని దేవుని ప్రార్థిస్తు
న్నాను. రెఫ్రాక్షన్ అనునది ఒక
కళ, మరియు డాక్టర్ గారు ఈ
కళలో అనుభవముగల ఉపాధ్యా
యుడు.

సం॥ ఎం. కే పండిత్
(ఎం. ఎ. ఎం, ఆర్. సి పి డి,
ఎం. టి బి డి)
శాలిగూడ, స్టేషన్ రోడు,
హైదరాబాదు,

సెంట్రల్ రైల్వే
వేలం అమ్మకపు నోటీసు

భారత రైల్వేలచట్టం 9 (1890) యొక్క 55, 56 సెక్షన్ల ననుసరించి, సి.పి. గూడ్స్, గాజుసామగ్రి, గట్టిసామగ్రి తదితర వివిధ సామానులు వంటి జమకట్టబడిన సామానులు, పార్శెళ్ళు. సికింద్రాబాద్ గూడ్స్ షెడ్‌లోని అన్‌కనెక్టెడ్ గూడ్స్ అండ్ పార్శిల్ ఆఫీసువద్ద జూన్ 1 వ తేదీఉదయం 10 గంటలకు బహిరంగవేలములో అమ్మబడతవి.

ధర చెల్లింపు వివరాలు- కొన్న వెంటనే పైకం చెల్లించటం- ఖచ్చితంగా ధరమట్టుకే చెల్లించాలి, మరికొంత చెల్లించగలమన్న నోటీసులు అంగీకరించ బడవు.

వేలానికి ఉద్దేశించబడిన వస్తువులనుగురించి సరియైన వర్ణన, నాణ్యత, పరిమాణ ఎంతఉన్నది అన్న విషయాలలో రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత తీసుకొనదు వేలానికి పెట్టబడిన వస్తువులను ఉపసంహరించుకునే హక్కును రైల్వే అడ్మినిస్ట్రేషన్ కలిగి ఉంటుంది

వేలమునకు పెట్టబడే వస్తువుల అచ్చు జాబితా ఈ దిగువ చోట్లలో వేలం తేదీకి ఒక వారం ముందుగా పొందవచ్చును.

1 ఇన్‌ఛార్జి గుమాస్తా, అన్‌కనెక్టెడ్ గూడ్స్ అండ్ పార్శెల్స్ ఆఫీస్, సికింద్రాబాద్ స్టేషను.
2. హెడ్ పార్శెల్ గుమాస్తా. సికింద్రాబాద్.
3. గూడ్స్ ఇన్ స్పెక్టర్, సికింద్రాబాద్.
4. ఛీఫ్ గూడ్స్ గుమాస్తా, హైదరాబాద్.
5. ఇన్ ఛార్జి గుమాస్తా, హైదరాబాద్ సిటీ బుకింగ్ ఆఫీస్, మదీనా బిల్డింగ్, హైదరాబాద్.
6. స్టేషన్ మాస్టర్, హైదరాబాద్, కాచిగూడా, బోలారం.

ఈ విషయమై దిగువ అధికారి వద్దనుండికూడా పూర్తి వివరములు పొందవచ్చును. క్లెయిమ్స్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, మెట్టుగూడా, సికింద్రాబాద్ (దక్కన్)

మే 31 వ తేదీ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వేలం వస్తువులను పరిశీలించుకొనవచ్చును.

వి. గణేష్ రావు
క్లెయిమ్స్ సూపరింటెండెంట్.
సికింద్రాబాద్
తి. 15-5-1958.

పాఠ్యగ్రంథాల జాతీయ కరణ
(1వ పేజీ తరువాయి)

మించాలని, ప్రాచీన బోధనా పద్ధతులను తిరిగి ప్రవేశపెట్టాలనీ ఆయన ఉద్బోధించారు.

ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవరెడ్డి చేసిన సేవలను ఆయన కొనియాడారు. త్వరలో జరుగనున్న ముఖ్య మంత్రి జన్మదినోత్సవానికి తాను స్వయంగా హాజరుకావటం జరగదు కనుక ఆయనకు తాను చదివించదలచుకున్న పద్యాలను నేడు తానే చదవదలచానని ముఖ్యమంత్రిని ఆశీర్వదిస్తూ కవి సామ్రాట్ పద్యాలు చదివారు.

శ్రీ పట్టాభిరామారావు ప్రసంగిస్తూ పాఠ్యగ్రంథాల ప్రచురణ జాతీయం చేయటమున్నది కొందరు భావిస్తున్నట్లుగా త్వరపడి క్రొత్తగా తీసుకొన్న చర్య కాదన్నారు.

పాఠ్యగ్రంథాల ప్రచురణ పెద్ద వ్యాపారంగా పరిణమించినదనీ, ప్రచురించబడిన పాఠ్య గ్రంథాల ప్రచురణలో పోటీ ఏర్పడి గ్రంథాల విద్యా ప్రమాణాలు మరింత దిగజారాయనీ ఆయన అన్నారు. పాఠ్య గ్రంథాల సంఘ పరిశీలనకు వచ్చిన పుస్తకాలలో నాలుగింట మూడువంతులు ఎన్నో విధాల హీనంగా ఉన్నాయనీ, సంఘం అమోదించిన గ్రంథాలలో కూడా పెక్కు గ్రంథాలు తృప్తికరంగా లేవనీ అన్నారు,

ప్రచురణ కర్తలు తమ గ్రంథాలే పాఠ్య గ్రంథాలుగా నిర్ణయించబడటానికి చేసే ప్రయత్నాలు విమర్శలకు, బహిరంగ విమర్శలకు గురిఅయిన వని ఆయన అన్నారు. ప్రాథమిక విద్యాభివృద్ధి దృష్ట్యా ప్రభుత్వం పాఠ్య గ్రంథాల ప్రచురణకు పూనుకోవాలని ఆంధ్ర ప్రభుత్వం నియమించిన ప్రాథమిక విద్యా సంఘం సూచించినదన్నారు. ప్రాథమిక విద్యా సంఘం సూచనలను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత పాఠ్యగ్రంథాల ప్రచురణను జాతీయం చేయాలని ప్రభుత్వం సంకల్పించినదన్నారు:

క్రమపద్ధతిగా రేపు తరగతి తెలుగు పాఠ్యగ్రంథాన్ని జాతీయకరణ పథకం క్రింద ప్రచురించామనీ ముందుముందు దశల వారీగా ఇతర తరగతుల పాఠ్య గ్రంథాలుకూడా జాతీయం చేయబడగలవనీ ఆయన అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ పాఠ్య గ్రంథాల ముద్రణాలయం సూపరింటెండెంట్ శ్రీ నారాయణ రావు వందన సమర్పణ చేశారు.

సోషలిస్టుల భావి కార్యక్రమం
ముఖ్య సమస్యలను తీసుకొని ఉద్యమాలు లేవదీస్తారట

హైదరాబాద్, మే 16

సోషలిస్టుపార్టీ వారు ఈ సంవత్సరం నాలుగైదు రగుల్తున్న సమస్యలపై తమ శక్తిని కేంద్రీకరించి, వాటి ఆధారంగా ప్రజా ఉద్యమాలను లేవదీస్తారని పార్టీ నూత్న అధ్యక్షుడు శ్రీ మధులిమాయె నేడిక్కడ ప్రకటించారు

శ్రీ లిమాయె నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగం చేశారు ఈ సందర్భంలో ఆయన ఉద్యమాలు లేవదీయటంతోపాటు పార్టీ వ్యవస్థకు సంబంధించిన కార్యక్రమాల పట్ల కూడా తగినంత శ్రద్ధ చూపుతామని అన్నారు.

ప్రజల దృష్టిని వారు ఈ క్రింది సమస్యలపై కేంద్రీకరింపజేయటానికి ప్రయత్నిస్తారట.

1. ఆహార సమస్య. బీహార్, రాజస్థాన్, తూర్పు ఉత్తర ప్రదేశ్‌లోని కొరత ప్రాంతాలలో కరువు నివారణ చర్యలు (2) ప్రభుత్వ యంత్రాంగంలో అన్ని స్థాయిలలోను ఉన్న అవినీతిని బట్ట బయలు చేయటం. (3) పట్టణ ప్రాంతాలలో నానాటికీ పెరిగిపోతున్న నిరుద్యోగసమస్యలు పారిశ్రామిక సంస్థలలో ఉద్యోగుల తొలగింపులు. (4) లాభసాటిగా లేని వ్యవసాయంపైన పన్ను మినహాయింపు (5) ఇంగ్లీషును తొలగించి దాని స్థానే ప్రజాభాషాభాషను ప్రవేశ పెట్టబడటం.

ఈ సమస్యలన్నీ సామాన్య మానవునికి సంబంధించినవేనని శ్రీ లిమాయె అన్నారు.

పార్టీలో విభేదాలు

పార్టీలో విభేదాలను గురించి ప్రస్తావించి శ్రీ లిమాయే విభేదాలు భారత దేశంలో అన్ని రాజకీయ పార్టీలలోను ఉన్నాయని పోతే సోషలిస్టు పార్టీలో విభేదాలను కొంచెం పెద్దగా చేసి చెప్పుతున్నారని అన్నారు.

వాతావరణం

హైదరాబాద్, మే 16

తెలంగాణాప్రాంతంలోఅక్కడక్కడ ఉరుములు మెరుపులతో జల్లులుపడినవి. ఆంధ్రప్రాంతంలో వాతావరణంపొడిగా ఉన్నదిఈస్తాఆంధ్రప్రాంతంలోఉష్ణోగ్రత మామూలుకన్న తక్కువగా ఉన్నది. రామగుండంవద్ద అత్యధిక ఉష్ణోగ్రత 42 డిగ్రీలు సెంటిగ్రేడ్ రికార్డు చేయబడింది.

రేపు సాయంత్రంవరకు వాతావరణసూచన: తెలంగాణా ప్రాంతంలో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో జల్లులు పడవచ్చు. జంట నగరాలలో వాతావరణం సాధారణంగాఉంటుంది. సాయంత్రం ఒకటిరెండు తుంపరలు పడే సూచనలున్నవి.

వ్యవసాయ బావులకు వాతావరణసూచన: తెలంగాణా జిల్లా లన్నింటిలోనూ అక్కడక్కడ ఉరుములు మెరుపులతో జల్లులుపడవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర జిల్లాలలో వాతావరణం పొడిగాఉంటుంది.

గత 24 గంటలలో ఉష్ణోగ్రత వివరాలు

గరిష్ఠ ఉష్ణోగ్రత 104 డిగ్రీలు.
కనిష్ఠ ఉష్ణోగ్రత 78 డిగ్రీలు.
ఉదయం 8-30 గంటలకు ఉష్ణోగ్రత 87 డిగ్రీలు.

ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలమధ్య వైరుధ్యం లేదు
ముఖ్యమంత్రి ఉద్ఘాటన

హైదరాబాద్, మే 16

ప్రభుత్వ ప్రయివేట్ రంగాలు రెండూకూడా మొత్తం మీద దేశప్రజల సంక్షేమాన్నే కోరుతున్నాయి గనుక ఈ రెంటికీమధ్య వైరుధ్య మేమీలేదని ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఆల్విన్ మెటల్ వర్క్సులో 1000 పని బస్సు షాడీ నిర్మాణం పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేయబడిన ఉత్సవంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి పైవిధంగా అన్నారు, ఆల్విన్ మెటల్ వర్క్సు దేశంలోని వివిధ రాష్ట్రాలలో జాతీయం చేయబడిన రోడ్డు రవాణా కార్పొరేషన్‌లకు బస్సుషాడీలను నిర్మించి ఇవ్వటంమేకాక విదేశాలకు సైతం ఎగుమతి చేస్తున్నది.

ఈ నాటి సమావేశానికి మాజీమంత్రి నవాబ్ జైన్ యార్ జంగ్ అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ప్రభుత్వ ప్రయివేట్ రంగాలు ఒకటి చేయలేనిది మరొకటిచేసి దేశంలోటును తీరుస్తాయని, ఇవిచాలావరకు పరస్పర సహయోగంతో పని చేస్తాయని ఆయన అన్నారు.

ఈసంస్థలో పనిచేసే కార్మికులకు బోనస్ లర్పిస్తూ వారు అందరి ప్రశంసలను అందుకొనడానికి అర్హులని అన్నారు. కార్మికులు చెమటఓడ్చి పని చేస్తేనేకాని సంస్థ ఘనకార్యాలను సాధించాలని గర్వపడడానికి వీలు లేదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కోసం ఈసంస్థలోనిర్మించబడిన వెయ్యబస్సును కార్పొరేషన్ తరపున స్వీకరిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కార్పొరేషన్ అధ్యక్షుడైన శ్రీ ఎం. పి. పాయ్ ఈ సంస్థ పనితనాన్ని ప్రశంసించారు,

ఆల్విన్ సంస్థలో నిర్మించబడిన బస్సులు ప్రపంచంలో ఉత్తమమైన వాటిలో చేర్చదగినవని అన్నారు. ఈ సంస్థ లాభాలకు అధిక ప్రాధాన్యమివ్వక ప్రజల సౌకర్యాలు, శ్రేయస్సుల అధిక శ్రద్ధవహిస్తున్నది గనుక తప్పక అభివృద్ధి పొందగలదని అన్నారు.

ఈ సంస్థ అభివృద్ధిని కోరుతూ కేంద్ర ట్రాన్స్‌పోర్ట్ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ రవాణా ఉపమంత్రి శ్రీ అహమద్ మొహియొద్దీను ప్రభృతులు సందేశాలు పంపారు.

ఆల్విన్ ఛీఫ్ ఇంజనీరు శ్రీ బి. బి గాంధీ సంస్థ అభివృద్ధిని గురించి నివేదిక చదివారు.

ఆరంభంలో బిర్లా బ్రదర్స్ ప్రతి

ఎగువ సభకు నామినేషన్‌లు
(1వ పేజీ తరువాయి)

లేదు.

తెలంగాణా నియోజకవర్గాలనుంచి నామినేషన్‌లు దాఖలు పరచినవారి పేర్లు ఈ దిగువ ప్రకటించబడినవి:

పట్టభద్రుల నియోజకవర్గం

శ్రీయుతులు కె కొండలరావు ఎస్ వి కొండపి, కె. వెంకటరామయ్య చిన్న సుబ్బయనానుబాల, శ్రీమతి జాస్తి సీతామహాలక్ష్మమ్మ, శ్రీయుతులు లక్ష్మారెడ్డి, అశావుర్ రహమాన్, పోలిశెట్టి రామచంద్ర రావు, కె. రాజేశ్వర రావు, ఎం. ఆనందం, హమీద్ అలీ ఉస్మాన్, ఎం. రంగయ్య, డాక్టర్ జె.సి. కామేశ్వర రావు, మహమ్మద్ నియామతుల్లా, బి జనార్దన రెడ్డి, పి మాధవరావు, అబ్దుల్ ఖైర్ సిద్దీఖి, జమీల్ అహమ్మద్ బేగ్, ఎస్ అఖ్తర్ హుసేన్, శ్రీరాములు, బి డి. ఆచారి, ఉదయ సుందర రావు, షేక్ మహమ్మద్ ఖలీలుల్లా.

ఉపాధ్యాయుల నియోజక వర్గం

శ్రీమతి ప్రమీలాదేవి, శ్రీయుతులు సయ్యద్ అజీజుద్దీన్, డి. రామ చంద్ర మూర్తి, ఆర్. నారాయణ స్వామి, సి బి వి అప్పారావు, కె. నారాయణ రావు, వి. వెంకటనాథశాస్త్రి, బి పెంచ్ నాగభూషణరావు, గిరిధర్ లాల్ సంఘి, పి ధర్మారెడ్డి, ఎన్. వి. కృష్ణ మాచారి, కొండపాటి మనోహర రావు, కె. రామమూర్తి.

స్థానికసంస్థలనియోజకవర్గం

శ్రీయుతులు గురువారెడ్డి, రామ చంద్రారెడ్డి, టి; మురళీధర రెడ్డి, వెంకట నరసింహాచారి, ఎర్రం రంగ నాయకులు, ఎర్రం సత్యనారాయణ, మహమ్మద్ యూనస్ సలీమ్, గులామ్ అహమద్ ఖాన్, కిలం సిద్ధారెడ్డి, ప్రతాపలింగం, అంజయ, జనార్దనరెడ్డి, సుబ్రహ్మణ్యం, వి. బాలకృష్ణ రామ మూర్తి నాయుడు, బొజ్జం నరసింలు, ఎ వాసుదేవరావు, ఎ. హామిద్ ఖాన్

ఒకసభకు ఒకేసారి ఇద్దరు అధ్యక్షులు!

కటక్, మే 16

కమ్యూనిస్టుపార్టీవారి ఆధ్వర్యంలో నిన్న సాయంకాలం ఇక్కడ ఏర్పాటు చేయబడిన ఒక బహిరంగసభలో నానాబల్లరిచెలరేగినది, తుదకుఒకసారి రెండు వర్గాలవారు పరస్పరం కొట్టుకొనుండా చేయడానికి పోలీసులు వచ్చి జోక్యం కల్పించు కోవలసిన పరిస్థితి ఏర్పడింది

ఒరిస్సాలో కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామా ఇవ్వడంవల్ల ఏర్పడిన పరిస్థితి పై పరిశీలనజరపడానికి ఏర్పాటు చేయబడిన ఈ సమావేశానికి అధ్యక్షత వహించవలసినదిగా రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ గురుచరణ్ పట్నాయిక్ పేరు ప్రతిపాదించబడగా, ఈ అల్లరి ప్రారంభమైనది. ఈ సభకు ఈయనే అధ్యక్షత వహిస్తారని ముందే కరపత్రాలద్వారా ప్రకటించటం జరిగింది. కాని సభలో హాజరై ఉన్న కొందరు కాంగ్రెసుసానుభూతి పరులు కటక్ మునిసిపాలిటీ అధ్యక్షుడైన మన్ మోహన్ మిశ్రా (కాంగ్రెస్) అధ్యక్షత వహించాలని ప్రతిపాదించారు.

ఇంతలో నినాదాలు ప్రతినినాదాలు ప్రారంభించబడినవి. ఈ అల్లరిలో నేగురుచరణ్ పట్నాయిక్ గారు వేదిక నెక్కి అక్కడ ఉన్న ఒకే ఒక కుర్చీని ఆక్రమించారు. శ్రీ మన్ మోహన్ దాస్ గారు అంతటితో ఊరుకోలేదు. ఆయనవెళ్ళి కుర్చీముందున్న టేబుల్ పైన ఎక్కి కూర్చున్నారు.

దీనితో ఒకటే అల్లరిప్రారంభమై మూడు గంటలవరకు తెరిపిలేకుండా సాగింది. ఈ అల్లరిలో ఇద్దరు "అధ్యక్షులలో" ఎవ్వరూ మాట్లాడటానికి వీలు చిక్కకపోగా సమావేశం ముగిసినట్లు ప్రకటించ బడింది. ఒకసారి ఇరుతెగలు ఒకరినొకరు కొట్టుకొనకుండా చేయడానికి పోలీసులు జోక్యం చేసుకోవలసి వచ్చింది.

Printed and Published by Srimati Sesta Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road, Hyderabad. Editor: K. S. Subrahmanyam.

ఫ్రాన్స్‌లో విషమ పరిస్థితి
హడావిడిగా పార్లమెంటు సమావేశం

పారిస్, మే 16

అల్జీరియా విషమ పరిస్థితులను పురస్కరించుకొని ప్రత్యేకాధికారాలను కోరటానికి ఫ్రాన్స్ ప్రధాని ఫ్లిమ్లిన్ నేషనల్ అసెంబ్లీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశాడు.

పారిస్ నగరంలో అల్లర్లు జరగకుండా 50 వేల మంది పోలీసులు, సైనికులు ఏ పరిస్థితినైనా ఎదుర్కొనటానికి సిద్ధంగా ఉంచబడ్డారు.

అర్ధరాత్రి మంత్రిమండలి సమావేశం జరుగుతుండగా ప్రధాని ఫ్లిమ్లిన్ బయటకు వచ్చి ప్రత్యేక అధికారాలు కావాలని తాను నేషనల్ అసెంబ్లీని (ఫ్రెంచి పార్లమెంట్) కోరనున్నట్లు విలేఖరులకు వెల్లడించారు.

ఫ్రాన్స్ యావత్తూ క్లిష్ట పరిస్థితులలో ఉన్నట్లు ప్రకటించటానికి, రిపబ్లిక్ అధ్యక్షతను స్వీకరించటానికి సంసిద్ధత తెలియపరుస్తూ, శ్రీ గాలె ప్రకటించిన ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనటానికి ప్రత్యేక అధికారాలను కోరగలనని, ఆయన అన్నారు.

దేశంలో విధ్వంసకర పక్షాలను అణచివేయాలనికూడా తన ప్రభుత్వం నిశ్చయించినట్లు శ్రీ ఫ్లిమ్లిన్ వెల్లడించారు. నాలుగుఅతివాదపక్షాలను రద్దు చేయటానికి అప్పుడే ఉత్తరువులు జారీ చేయబడినవి జనరల్ ఛార్లెస్ డిగాలే "ప్రజారక్షణ ప్రభుత్వం" స్థాపించాలని విజ్ఞప్తి చేసిన యువజాతి ఉద్యమ నాయకుడు జాకస్ సిడోస్ పక్షం గూడా రద్దుచేయబడిన పక్షాలలో ఉన్నది.

అర్ధరాత్రి 1-15 గంటలకు మంత్రిమండలి సమావేశం ముగిసిన వెంటనే ఉక్కు శిరస్త్రాణాలు ధరించిన పోలీసులు నేషనల్ అసెంబ్లీచుట్టు ప్రక్కల కల ప్రాంతాలలోనూ, సీన్ నది తీర ప్రాంతాలలోనూ, కాపలాగా నియమించబడ్డారు.

డజనుమంది కమ్యూనిస్టు సభ్యులు మరో డజనుమంది సోషలిస్టుసభ్యులూ నేషనల్ అసెంబ్లీభవనంలో "కాపలా"కాస్తూ కూర్చున్నారు. ఫాసిస్టు ముఠాలు భవనం ఆక్రమించు కొనటానికి ప్రయత్నించే పక్షంలో పౌరుషక గంట మ్రోగించటానికి సిద్ధంగా తాము అసెంబ్లీభవనంలో తిష్ఠవేసినట్లు వారుచెప్పారు.

అల్జీరియాలో తిరుగుబాటుచేసిన సైన్యం ఇకముందు ఏమిచేయనున్న దన్నవిషయం చర్చించటానికి నేషనల్ అసెంబ్లీ సమావేశమైనపుడు అసెంబ్లీ భవనాన్ని రక్షించటానికిగాను పోలీస్, మిలిటరీ సైన్యాల కాపలా కావాలని అసెంబ్లీ అధ్యక్షుడు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని, పారిస్ ప్రధాన పోలీస్, మిలిటరీ అధికారులు, 50 లేక 60 వేలమంది సాయుధ బలగాన్ని అందుకుగాను కేటాయించారు

అధికారం స్వీకరించటానికి తాను సంసిద్ధుడనని జనరల్ ఛార్లెడిగారు చేసిన ఒక ప్రకటన ఫలితంగా పరిస్థితి ఇంత ప్రమాదంగా పరిణమించింది

అల్జీరియాలో శ్రీ రాబర్టులాంతో స్టేను 'నివాసమంత్రి' గా తిరిగి నియమించినప్పటంలో అల్జీరియాలోని విషమ పరిస్థితి చక్కబడగలదని ఇక్కడ పెక్కుమంది అంటున్నారు. శ్రీ లాంతోస్టే విలేఖరులతో ఇలాఅన్నారు:

"నేను అయినట్లయితే నేను అల్జీరియాకు తిరిగి వెళ్లగలిగి ఉండేవాడ్ని కాని ఇప్పుడు పరిస్థితి చెయ్యి దాటిపోయింది"

అల్జీరియా అధీనంచేసుకొన్న సైనిక నాయకులు, పౌరులు చేసిన విజ్ఞప్తి జనరల్ ఛార్లెస్ డిగాలె "సరే" నని సమాధానమివ్వడంవల్ల పరిస్థితి విషమించినదని శ్రీ లాంతోస్టే ఉద్దేశపడ్డాడు

ఇప్పుడు ఫ్రాన్స్ దేశమంతటా "విషమస్థితి" ఏర్పడినట్లు నేషనల్ అసెంబ్లీ ప్రకటించాలని ప్రధాని ఫ్లిమ్లిన్ ప్రయత్నిస్తున్నారు. దేశమంతటా 'విషమస్థితి" ప్రకటించినట్లయితే, దేశం నలుమూలల ఆయా ప్రాంతస్థానిక అధికారులు పోలీస్ బలంతో, ఏ గృహానైనా, ఏ క్షణంలోనైనా శోధించవచ్చు. అనుమానంపై ఏ వ్యక్తినైనా అరెస్టు చేయించవచ్చు.

నేషనలిస్టుల తిరుగుబాటు ప్రారంభమైన తరువాత అల్జీరియాలో "విషమ స్థితి" ప్రకటించబడింది.

ప్రభుత్వంతో సహకరించాలని సోషలిస్టు నాయకులు తమ వర్గీయులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి సర్వవిధాల చేయూతనిస్తామని ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రతిజ్ఞ పూనారు

సైనికవిప్లవం జరగటమంటూ తటస్థిస్తే దానిని అణచివేయటానికి సంసిద్ధులుగా ఉండమని కమ్యూనిస్టు నాయకులు అనుచరులను హెచ్చరించారు.

పారిస్‌లోని పత్రికలలో కమ్యూనిస్టు పత్రిక "హ్యూమనైట్" మాత్రమే స్పష్టంగా ఛార్లెస్ డిగాలేను విమర్శించింది. ముసుగు తొలగించి నిజస్వరూపం బయట పెట్టాడని ఆయనను ఆ పత్రిక విమర్శించింది,

దేవికుళం ఉపఎన్నికలో ముమ్మరంగా పోలింగ్
తమ అభ్యర్థి గెలుపు ఖాయమని ఉభయ పక్షాల విశ్వాసం

మున్నార్ (కేరళ), మే 16

అఖిల భారత ప్రాముఖ్యాన్ని వహించిన దేవికుళం ద్విసభ్య నియోజకం వర్గంలోని జనరల్ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో ఈ రోజున మొత్తం 1,65,000 మంది ఓటర్లలో నుంచి సుమారు 75 శాతం మంది పోలింగ్‌లో పాల్గొన్నారు.

ఈ ఉపఎన్నికలలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు రెండూ కూడా బహిర్మండమైన ప్రచారం చేసాయన్న సంగతి పాఠకులకు విదితమే

ఈరోజున పోలింగ్ పూర్తయిపోయిన తర్వాత అటు కమ్యూనిస్టులు, ఇటు కాంగ్రెసు వారు కూడా తమ అభ్యర్థి గెలుస్తాడనే ఆశాభావాన్ని సమానంగా ప్రకటించారు కాంగ్రెస్ ప్రతినిధి ఫలితం తమపార్టీ అభ్యర్థికి "అనుకూలంగా" ఉండగలదని అన్నారు కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి తమఅభ్యర్థి గెలిచి తీరుతాడని అన్నాడు.

ఓట్లలెక్కింపు మే 19 వ తేదీనాడు జరుగుతుంది. ఫలితంకూడా ఆరోజే ప్రకటించ బడుతుందని భావించబడుతున్నది.

ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిచిందంటే కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులసంఖ్య, అధికార పార్టీఅయిన కమ్యూనిస్టులసంఖ్య (స్పీకర్‌నుమినహాయించి) సమానస్థాయికి వస్తాయి. అంటే ప్రతిపక్షాల మొత్తం సంఖ్య 63. కమ్యూనిస్టు టక్కుటైపైన ఎన్నుకోబడిన స్పీకర్‌ను మినహాయించి ఆ పార్టీ సభ్యుల సంఖ్య కూడా 63 అవుతుంది. శ్రీ సి.జి. జనార్దన్ అనే ఒక ప్రతిపక్ష సభ్యుని ఎన్నిక వివాదంలో ఉన్నది. ఆయనఎన్నిక తెల్లుతుందా లేదా అనే విషయంపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వవలసి ఉన్నది.

గత జనరల్ ఎన్నికలలో ఈ స్థానం నుంచి అసెంబ్లీకి ఎన్నికైన శ్రీమతి రోశమ్మ పున్నూస్ ఎన్నిక చెల్లనేరదని ట్రిబ్యూనల్ తీర్పు ఇచ్చినఫలితంగా జరుగుతున్న ఈ ఉపఎన్నికలో నలుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

వూరగాయలకు పెట్టిన పేరు
A S బ్రాండ్ పైరు నువ్వుల చారు పప్పుచారు
సామర్లకోట

గోదావరి జిల్లా పైరు నువ్వులను నూనె నీటితో కడిగి, చారుపప్పు చేసి, కర్రగానుగలమీద తయారు చేయుచబడినది.

37, 9, 4 1/2 పౌనుల సైజులలో సీలుచేసిన డబ్బాలు అమ్మబడుచున్నవి

అన్ని దుకాణములలో దొరుకును

హెచ్చరిక: A S. సీళ్లను గమనించే యెడల కల్తీ భయము ఉండదు.

డిపో: 30986 పబ్లిక్ స్ట్రీట్, సికింద్రాబాద్.

(Laxmi & Co.)

ఆల్జీరియా పరిస్థితిపై నాసర్ వ్యాఖ్య
(1 వ పేజీ తరువాయి)

మరింత దీవం గావచ్చునని కర్నల్ నాసర్ ఈరోజున స్వదేశానికి వెడుతూ ఇక్కడికి వచ్చినప్పుడు అన్నారు.

అల్జీరియాకు అధికార బాధ్యతలను ప్రజా "రక్షణ సంఘాలు" స్వాధీనం చేసుకొన్న విషయాన్ని గురించి ఆయన ప్రస్తావించారని భావించబడుతున్నది.

కర్నల్ నాసర్ బుడాపెస్టులో 91 నిముషాలసేపు ఆగారు. ఈ సమయంలో ఆయనను హంగెరీ ప్రధాని డాక్టర్ ఫెరెంక్ మ్యూనిచ్‌తో సహా అనేక మంది ప్రముఖులు కలుసుకున్నారు. అల్జీరియా గురించి ప్రస్తావిస్తూ కర్నల్ నాసర్ పేర్కొనివారు ట్యునీషియా సరిహద్దుపైనున్న అల్జీరియా పౌరులను ఆ ప్రాంతం నుంచి పారద్రోలి వారి గ్రామాలను, పంట పొలాలను తుపాకులతోను, విమానాలతోనూ ధ్వంసం చేశారని అన్నారు.

శుక్రవారం 25-5-58న బ్రహ్మాండమైన విడుదల!

ASHOK KUMAR

(Trupix)

[illegible] సంవత్సరపు ఉత్తమ సంగీత చిత్రం... ఈ చిత్రంలోని పాటలను రేడియో సిలోన్‌లో ప్రతి బుధవారం "బినాకా గీత్ మాలా"లో విని ఆనందించండి...

శ్రీ శక్తి ఫిల్మ్స్‌వారి

హౌరా బ్రిడ్జ్

నటీనటులు: అశోక్‌కుమార్, మధుబాల, కె ఎన్. సింగ్, కమ్మూ, మదన్‌పురి, సుందర్, ధూమల్, ఓంప్రకాశ్

సంగీతం: ఓ.పి. నయ్యర్ దర్శకత్వం: శక్తిసామంత్

రాయల్ హైదరాబాదు
లిబర్టీ హైదరాబాద్

— జగత్ పిక్చర్స్ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

ఫిల్మ్ ఇండియా కార్పొరేషన్ సమర్పించు

సోనేకి చిడియా

నటీనటులు: నూతన్, బల్‌రాజ్ సాహనీ, తలత్, ధూమల్, అల్‌లతీఫ్, ప్రతిమాదేవి, కుమ్‌కుమ్

సంగీతం: ఓ. పి నయ్యర్ దర్శకత్వం: మహేంద్ లతీఫ్

పాటలు: [illegible] అనుయాయి

అశోక్ హైదరాబాదు
మనోహర్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3-15, 6-15, 9-30

— విజయ రిలీజ్ —

(Trupix)

నేడేచూడండి! నేడేచూడండి!!

నేషనల్ ఆర్ట్ డిస్ట్రిబ్యూటర్స్ సమర్పించు

"శివకామి" వారి

వీరఖడ్గము [తెలుగు]

నటీనటులు:
ఎమ్. జి రామచంద్రన్
టి ఆర్ రాజకుమారి
బి ఆర్. సరోజ
టి. ఎస్. బాలయ్య
అంగముత్తు
చంద్రబాబు
ఇ వి సరోజ
వెంకటాచలం
వగైరా

దర్శకత్వం: రామన్న
పాటలు: ఆరుద్ర

కమల్ హైదరాబాదు
అజంతా సికింద్రాబాదు

ఆటల సమయాలు: 2-30, 6-15, 9-45

(Trupix)

— చమియా రిలీజ్ —